TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య  సంపుటి 1  సంచిక 177  నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ .  మంగళవారం 26 మే 2026  వెల 4:00

"నిజాయితి" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

### ఇకపై తెలంగాణ లోని అన్ని నియోకవర్గాల్లో ఎస్‌హెచ్‌జిల

# ఉమెన్ పెట్రోల్ బంక్స్

## మహిళలకు అదిరిపోయే గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

- ఇప్పటికే ప్రయోగాత్మకంగా చేపట్టిన బంక్‌లు లాభాల్లో
- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాలకు విస్తరించాలని నిర్ణయించుకుంది.
- సెర్ప్ ఆధ్వర్యంలో చమురు సంస్థలతో చర్చలను కూడా ప్రభుత్వం వేగవంతం చేసింది
- తెలంగాణలోని సాధికారత, మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక స్థితిగతులను పెంపొందించే దిశకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు



హైదరాబాద్, మే 25 (నిజాయితి): మహిళలకు అదిరిపోయే గుడ్‌న్యూస్.. ఇకపై అన్ని నియోజకవర్గాల్లో ఉమెన్ పెట్రోల్ బంక్స్! రాష్ట్రంలో మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం సూపర్ గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాల్లో ఇప్పటికే మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌లను ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. ఇకపై

4లో

## సమతుల పోషకాహారంతోనే ఆరోగ్యం. చిరుధాన్యాలను ఆహారంలో ఎక్కువగా వినియోగించాలి.

- అదనపు కలెక్టర్ నర్సింగరావు.

## ఘనంగా మహిళా వారోత్సవాలు ప్రారంభం.




4లో

జోగులాంబ/గద్వాల, మే 25 (నిజాయితి) : ప్రతి ఒక్కరూ సమతుల పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని, ఆహారంలో చిరుధాన్యాలను ఎక్కువగా వినియోగించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో సోమవారం న్యూట్రిషన్ గురించి ఐడిఓసి సమావేశపు మందిరంలో ప్రత్యేక

## రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తున్నాము

హైదరాబాద్, మే 25 (నిజాయితి): రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు.
మద్దతు ధరలు ప్రకటించడమే తప్ప కేంద్రం రాష్ట్రంలో పంటను కొనుగోలు చేయడం లేదని, కనీసం 30 శాతం కూడా సేకరించడం లేదని వివరించారు.
ముఖ్యమంత్రి తో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సమావేశమైంది. రాష్ట్రంలో సుదీర్ఘ కాలం పెండింగ్ ఉన్న కార్మికుల కనీస వేతనాల పెంపు నిర్ణయంపై ఈ సందర్భంగా ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపింది.
ఈ సందర్భంగా వివిధ అంశాలపై ముఖ్యమంత్రి స్పందిస్తూ, రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తున్నామన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కారణంగా హమాలీలు తరలివెళ్లడంతో ఇక్కడ కొంత కొరత ఏర్పడిందని, అలాగే, ఎండల కారణంగా మధ్యాహ్నం సమయంలో పని జరగడం లేదన్నారు. ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం సమీక్ష చేస్తున్నానని తెలిపారు.
సన్నవడ్లకు రూ. 500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తున్నామని, మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.
మూసీ నిర్వాసితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, స్థానికంగానే నివాసాలు మంజూరు చేస్తామన్నారు. ఈ విషయంలో పార్టీలు రాజకీయం చేయడం తగదన్నారు. మూసీ పునరుజ్జీవం చేసి అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు.
మూసీ కాలుష్యం వల్ల నల్గొండ జిల్లా ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిందని, అక్కడ ఎదురవుతున్న పరిస్థితులను వివరించారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు వల్ల యువతకు ఉపాధి లభించడమే కాకుండా నగర ప్రజల



జీవన విధానం మెరుగవుతుందని చెప్పారు.
ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తున్నామని, చేపడుతున్న కార్యక్రమాలను వారికి వివరించారు. నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, అందులో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన బ్రేక్‌ఫాస్ట్, భోజనం అందిస్తున్నాం తెలిపారు.
తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెబుతూ, ఆరుట్ల పాఠశాలను ఒకసారి సందర్శించాలని సీపీఎం నాయకులను కోరారు.
ఈ సమావేశంలో సీపీఎం నాయకులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి , పి. సుదర్శన్ , జ్యోతి గ, నున్నా నాగేశ్వరరావు మల్లు లక్ష్మి సామినేని స్వరాజ్యం ఎం. గోపాలరావు తో పాటు రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి సీతక్కతో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి భేటీ

### జూన్ 3న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



4లో

హైదరాబాద్/ నాగర్‌కర్నూల్, మే 25 (నిజాయితి): నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు ఈ రోజు ఉదయం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క)ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన పలు పెండింగ్ సమస్యలు, అభివృద్ధి పనులపై వారితో సుదీర్ఘంగా చర్చించారు.
ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు కొత్త రోడ్ల నిర్మాణం, దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు, అలాగే నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేస్తూ

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటకు ఘన శ్రీకారం

**జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమీక్ష సమావేశం**

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ**

**"బడిమానేసిన ప్రతి చిన్నారి మళ్లీ బడిబాట పట్టాలి"**

**-అధికారులకు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక స్పష్టమైన ఆదేశాలు**



నారాయణపేట, మే 25 (నిజాయితి): జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రజా భాగస్వామ్యంతో విజయవంతం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో బడిబాట కార్యక్రమ అమలు, నమోదు లక్ష్యాలు, గ్రామస్థాయి ప్రచార కార్యక్రమాలు, పాఠశాలల సిద్ధతపై విస్తృతంగా చర్చించారు.
జిల్లాలో బడిమానేసిన పిల్లలు, ఇప్పటివరకు ఏ పాఠశాలలోనూ నమోదు కాని విద్యార్థులు, బడి ఈడు గల బాలబాలికలను ప్రత్యేక సర్వేల ద్వారా గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. గ్రామాలు, తండాలు, కాలనీల వారీగా ఇంటింటి సర్వే నిర్వహించి ఒక్క చిన్నారి కూడా విద్యకు దూరం కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.

**"ప్రతి పాఠశాల ప్రత్యేక కార్యాచరణ"**

గత మూడు సంవత్సరాల నమోదు వివరాలను విశ్లేషించి ఈసారి మరింత మెరుగైన నమోదు సాధించేలా ప్రతి పాఠశాల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. అవకాశం ఉన్న పాఠశాలల్లో అధిక శాతం నమోదు పెరిగేలా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.

**పాఠ్యపుస్తకాల పంపిణీ ఆన్లైన్ నమోదు**

ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు, ఇంగ్లీష్ మీడియం, ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమాలు వంటి సౌకర్యాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.
పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి వెంటనే పాఠ్యపుస్తకాలు అందజేసి, సంబంధిత వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

**ప్రజా భాగస్వామ్యంతో బడిబాట**

బడిబాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆలుమ్ని కమిటీలు, ఆప్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గ్రామ సభలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారం, తల్లిదండ్రుల సమావేశాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను ప్రజలకు చేరవేయాలని తెలిపారు.

**దశలవారీగా బడిబాట కార్యక్రమాలు**

బడిబాట కార్యక్రమంలో భాగంగా మే 14న తల్లిదండ్రులు, స్వయం సహాయక సంఘాలు, ఆప్ కమిటీ సభ్యులతో సమావేశాలు, మే 21న అంగన్‌వాడీ టీచర్లు మరియు తల్లుల కమిటీలతో సమావేశాలు, మే 28న యువత మరియు గ్రామ నాయకులతో సమావేశాలు నిర్వహించనున్నారు. జూన్ 3న గ్రామసభలు, జూన్ 4 నుంచి 10 వరకు ఇంటింటి సర్వేలు, విద్యార్థుల నమోదు కార్యక్రమాలు చేపట్టనున్నారు. జూన్ 12 నుంచి 19 వరకు పాఠశాల స్థాయిలో స్వాగత కార్యక్రమాలు, ఫౌండేషన్ లిటరసీ, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్, డిజిటల్ అవగాహన, క్రీడా దినోత్సవాలు నిర్వహించనున్నట్లు సమావేశంలో వివరించారు.

**ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంపు**

ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న డిజిటల్ తరగతులు, క్రీడా సదుపాయాలు, లైబ్రరీలు, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, కెరీర్ గైడెన్స్, విద్యార్థుల సంక్షేమ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని కలెక్టర్ సూచించారు.
ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజు, వివిధ జిల్లా శాఖల అధికారులు, సీఎంఓ రాజేంద్రకుమార్, ఏ ఎమ్ ఓ విద్యాసాగర్ మరియు జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
నిజాలను నిర్భయంగా
ప్రజల ముందుకు తీసుకు వెళ్లే
తెలుగు దినపత్రికతో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని
జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను
వివరాలకు సంప్రదించండి
9441946907

# అభివృద్ధి ప్రణాళికలకు జనగణన గణాంకాలే ఆధారం

## మే 30లోగా పెన్షనర్ల లైవ్ ఆథెంటికేషన్ పూర్తి చేయాలి.
## ప్రతి ఇంటి వివరాలు కచ్చితంగా నమోదు చేయాలి.
## జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**నాగర్‌కర్నూల్, మే 25 (నిజాయితీ):** నాగర్ కర్నూల్ పట్టణం లో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మే 30లోగా పెన్షనర్ల లైవ్ ఆథెంటికేషన్ పూర్తి చేయాలని సూచన, జూన్ 9లోగా 100 శాతం జనగణన ఎన్యుమరేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు.
రాష్ట్ర ప్రభుత్వం అందించే, చేయూత పెన్షనర్ల లైవ్ ఆథెంటికేషన్ ప్రక్రియను పరిశీలిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ఈ ప్రక్రియ అత్యంత కీలకమని పేర్కొన్నారు. మే 30లోగా లైవ్ ఆథెంటికేషన్‌ను పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు వంటి లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి సేవలు అందించాలని సూచించారు. ఎవరూ పెన్షన్‌కు దూరం కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని స్పష్టం చేశారు. బయోమెట్రిక్ ధృవీకరణ ప్రక్రియలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
ఈ సందర్భంగా జన గణనలో భాగంగా కొనసాగుతున్న హౌస్ లిస్టింగ్ ప్రక్రియను అంబేద్కర్ కాలనీ లో హౌస్ లిస్టింగ్ నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలన జరిపారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు గుర్తింపు కార్డులు ధరించారా లేదా అన్నది గమనించారు. వారు జన గణన విధులు నిర్వర్తిస్తున్న తీరును పరిశీలించి, ఇప్పటివరకు హౌజ్ లిస్టింగ్ ఎంత శాతం పూర్తయ్యింది తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వీయ గణన చేసుకున్న వారికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.
జనగణన ప్రక్రియ అత్యంత బాధ్యతాయుతమైన కార్యక్రమమని పేర్కొంటూ ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. తప్పిదాలకు అవకాశం లేకుండా జాగ్రత్తగా జన గణన జరపాలని అన్నారు. జన గణనకు సంబంధించి ప్రగతిని తెలియజేస్తూ రోజువారీ నివేదికలు పంపాలని ఆదేశించారు.
జూన్ 9లోగా 100 శాతం ఎన్యుమరేషన్ పూర్తి చేయాలని సిబ్బందికి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించారు. భవిష్యత్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రణాళికలు, నిధుల కేటాయింపులో జనగణన గణాంకాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అందువల్ల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.
జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, , రెవెన్యూ అధికారులు, జనగణన సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనులపై విస్తృత తనిఖీలు

## జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**నాగర్‌కర్నూల్, మే 25 (నిజాయితీ):** సోమవారం ఉదయం నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, జనగణన ప్రక్రియ పురోగతిపై విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.
ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను పరిశీలిస్తూ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, అధికారులకు పలు సూచనలు చేశారు.
మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న రెండు సేవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ) పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణ పారిశుధ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో మురుగు నీటి శుద్ధి కేంద్రాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.
అలాగే నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులు సద్వినియోగం అయ్యేలా పర్యవేక్షణ చేపట్టాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో ఎస్‌టీపీలు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.
తనిఖీల సందర్భంగా పట్టణంలోని వెజ్ మరియు నాన్-వెజ్ మార్కెట్లను కూడా పరిశీలించారు. మార్కెట్లలో పరిశుభ్రత, వ్యాపారులకు అందుతున్న సౌకర్యాలు, ప్రజలకు అందుబాటులో ఉన్న మౌలిక వసతులపై వివరాలు సేకరించారు. ముఖ్యంగా నాన్-వెజ్ మార్కెట్ భవనాన్ని మున్సిపల్ టౌన్ హాల్‌గా అభివృద్ధి చేసే ప్రతిపాదనలపై మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డితో చర్చించారు.
ప్రజలకు సామాజిక, సాంస్కృతిక, అధికారిక కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా టౌన్ హాల్‌ను అభివృద్ధి చేయాలని సూచించిన కలెక్టర్, భవనంలో పార్కింగ్ సౌకర్యం, తాగునీటి వసతి, పరిశుభ్రత, సమావేశాల నిర్వహణకు అనువైన హాల్, విద్యుత్ వంటి సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేసి, ప్రభుత్వ సేవలు సమర్థవంతంగా అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.
జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, జనగణన సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది - మంత్రి జూపల్లి



**నాగర్‌కర్నూల్, మే 25 (నిజాయితీ):** నాగర్ కర్నూల్ జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం ఆకస్మికంగా రైస్ మిల్లులను తనిఖీ చేశారు.
జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, జిల్లా ఎస్పి డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ల తో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సత్యసాయి రైస్ మిల్లు, చందుబట్ల ప్రాంతంలోని శ్రీ వెంకటేశ్వర అగ్రో ఇండస్ట్రీస్ ను సందర్శించి వరి ధాన్యం కొనుగోలు, నిల్వలు, అన్‌లోడింగ్ ప్రక్రియలను క్షేత్రస్థాయిలో మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు.
తనిఖీల సందర్భంగా మిల్లుల వద్ద పెద్ద సంఖ్యలో వరి ధాన్యం లోడుతో లారీలు రోజుల తరబడి నిలిచిపోయి ఉండటం గమనించిన మంత్రి అధికారులు మిల్లర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని సమయానికి అన్‌లోడ్ చేయకుండా ఆలస్యం చేయడం వల్ల తీవ్ర నష్టం జరుగుతోందని మండిపడ్డారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఇప్పటికే ధాన్యం నిల్వలు పేరుకుపోతుండగా, మిల్లుల్లో సరైన సమన్వయం లేకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోందని సూచించారు.
రైస్ మిల్లుల యాజమాన్యాలను నేరుగా ప్రశ్నించిన మంత్రి, "ధాన్యం అన్‌లోడ్ ప్రక్రియలో ఎందుకు జాప్యం జరుగుతోంది?, రైతుల లారీలు రోజులు తరబడి ఎందుకు నిలిపివేస్తున్నారు?" అంటూ వివరణ కోరారు. రైతులపై అదనపు భారంగా మారుతున్న తాలు, తరుగు పేరుతో జరుగుతున్న అక్రమాలపై కూడా ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. రైతులను మోసం చేసే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.
కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితిని సమీక్షించిన మంత్రి, ధాన్యం నిల్వలు అధికమవడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలింపులో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులకు కూడా మంత్రి కీలక సూచనలు చేశారు. రైస్ మిల్లులు, గోదాముల వద్ద ప్రతి లారీ సమయానికి అన్‌లోడ్ అయ్యేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని ఎస్పీని ఆదేశించారు. అవసరమైతే మిల్లులు, గోదాముల వద్ద ప్రత్యేక పోలీస్ నిఘా ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మంత్రి జూపల్లి, "రైతులకు నష్టం కలిగించే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం పేరుకుపోకుండా వెంటనే మిల్లులకు తరలించి అన్‌లోడ్ చేయాలి. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ మాట్లాడుతూ...., జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియలను మరింత వేగవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రికి, కలెక్టర్ తెలిపారు.
రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యం ఎక్కడా నిల్వలుగా పేరుకుపోకుండా తక్షణమే రైస్ మిల్లులకు తరలించేలా అన్ని శాఖల మధ్య సమన్వయం బలోపేతం చేసేలా జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలు, రవాణా శాఖ, మిల్లుల యాజమాన్యాల మధ్య సమయపాలన తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
మిల్లుల వద్ద లారీల అన్‌లోడింగ్‌లో జాప్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ కోసం తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బందిని ప్రత్యేకంగా నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం నుంచి బయలుదేరే ధాన్యం లారీ కదలికను రియల్ టైమ్‌లో పర్యవేక్షించే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, తీసుకుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావుకు కలెక్టర్ వివరించారు.
రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా చూడటం జిల్లా యంత్రాంగం ప్రధాన బాధ్యత అని,తాలు, తరుగు వంటి అంశాల్లో పారదర్శకత కోసం స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేసే, అక్రమాలు జరిగినట్లు తేలితే కఠిన చర్యలు తప్పవని మిల్లర్లకు కలెక్టర్ హెచ్చరించారు. రైస్ మిల్లుల వద్ద నిల్వలు, అన్‌లోడింగ్ ప్రక్రియపై రోజువారీ సమీక్ష నిర్వహించి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ మంత్రికి, తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్ , డి.ఎస్.పి శ్రీనివాసులు, పౌరసరఫరాల శాఖ అధికారులు మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# డీజిల్ రేటు పెంచి వెన్నుపూస విరుస్తున్న బిజెపి ప్రభుత్వం -

## ఐఎన్‌టియుసి తాలుకా అధ్యక్షులు మహబూబ్ అలీ



**అచ్చంపేట, మే 25 (నిజాయితీ):** సోమవారం ఐఎన్‌టియుసి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ మాట్లాడుతూ డీజిల్ పెట్రోల్ రేట్లు పెంచడంతో ట్రాన్స్పోర్ట్ మీద భారం పడి ప్రతి వస్తువు రేట్లు పెరుగుతాయి అమెరికా ఇరాన్ యుద్ధం అడ్డం పెట్టుకొని డీజిల్ పెట్రోల్ రేట్లు విపరీతంగా పెంచుతూ సామాన్య మానవుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం చింతపండు పప్పు ఉప్పు మంచి నూనె సబ్బులు కందిపప్పు అన్ని వస్తువులపై భారం పడి రేట్లు విపరీతంగా పెరుగుతున్నాయి ఉన్నవాడికి ఇది ఏది కనిపియ్యదు. లేనివాడికి అర్థం అవుతుంది కంటికి కన్నీళ్లు వస్తున్నాయి బ్రతకలేని పరిస్థితికి దిగజారుస్తున్నారు. ఏవి కొనలేకపోతున్నారు ఏడుస్తూ జీవనం కొనసాగిస్తున్నారు బిజెపి గవర్నమెంట్ వచ్చిన తర్వాత డీజిల్ రేటు పెట్రోల్ రేట్లు విపరీతంగా పెంచుకుంటూ పోతున్నారు మీకు చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే లీటర్ మీద 34 రూపాయలు తీసుకుంటున్నారు కేంద్ర ప్రభుత్వం ఈ ముప్పై నాలుగు రూపాయలను కనీసం 15 రూపాయలు తీసుకొని మీ చిత్తశుద్ధిని చాటండి ప్రతి లీటర్ మీద 34 రూపాయలు కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తుంది కాబట్టి వెంటనే డీజిల్ పెట్రోల్ రేట్లు తగ్గించాలని అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ అచీఖజ జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ పాషా బల్మూర్ ఐఎన్టియుసి మండల అధ్యక్షులు చందు నాయక్ ఉప్పునుంతల ఐఎన్టియుసి మండల అధ్యక్షులు రామచంద్రయ్య అచ్చంపేట మండల అధ్యక్షులు మౌలానా తాలూకా సహాయ కార్యదర్శి ఉస్మాన్ తాలూకా ఐ ఎన్ టి సి జాయింట్ సెక్రెటరీ వెంకటేష్ తదితరులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# సాగునీరు మరియు భూగర్భ జలాలపై సెక్రటేరియట్‌లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం



**హైదరాబాద్, మే 25 (నిజాయితీ):** కర్ణాటక ఇరిగేషన్ మంత్రి ఎన్ఎస్ బోసురాజ్, తెలంగాణ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్, భూగర్భ నీటి లభ్యత పై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో భూగర్భ జలాల పరిస్థితిపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు....
సచివాలయంలోని తన ఛాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో నీటి మట్టాల పరిస్థితి, సాగునీటి అవసరాలు, తాగునీటి సరఫరా, అలాగే రానున్న కాలానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు ,ఈఎన్సి లు , అధికారులు పాల్గొన్నారు..

TGTEL/25/A3750
... నిజమే ... నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
మంగళవారం
మే 26, 2026



# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కార విధానంలో సంస్కరణలు

## నేటి ప్రజావాణికి 61 దరఖాస్తులు, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కీలక మార్పులు



**నాగర్‌కర్నూల్, మే 25 (నిజాయితి):** నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించడంతో పాటు అధికారుల జవాబుదారితనం పెంచే దిశగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కీలక మార్పులను అమలు చేశారు.

ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావడం, ఫిర్యాదుల పరిశీలనలో పారదర్శకత పెరగడం, సంబంధిత శాఖలతో నేరుగా సమన్వయం కల్పించడం లక్ష్యంగా ఈ కొత్త విధానాన్ని తీసుకువచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

ఇప్పటి వరకు ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుదారులు నేరుగా జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలు సమర్పించేవారు. దీంతో అన్ని రకాల ఫిర్యాదులు ఒకేచోట చేరి సంబంధిత శాఖలకు పంపడంలో ఆలస్యం ఏర్పడుతుందని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కార ప్రక్రియను మరింత సమర్థవంతంగా మార్చేందుకు కలెక్టరేట్‌లో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టారు.

కొత్త విధానం ప్రకారం ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను ముందుగా సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాల సూపరింటెండెంట్లు పరిశీలిస్తారు. ఫిర్యాదు కొత్తదా, ఇప్పటికే నమోదైందా, ఏ శాఖకు సంబంధించినదో గుర్తించి ఫిర్యాదుదారులను సంబంధిత అధికారుల వద్దకు మార్గనిర్దేశం చేస్తారు.

ఆ తరువాత ఫిర్యాదుదారులు నేరుగా సంబంధిత శాఖ ఉన్నతాధికారులను కలిసి తమ సమస్యలను వివరించి ఫిర్యాదులను సమర్పించనున్నారు. శాఖ అధికారులు ఫిర్యాదులను స్వీకరించి సమస్య పరిష్కారానికి చేపట్టే చర్యలు, ప్రస్తుత స్థితి, సాధ్యమైన పరిష్కార మార్గాలపై స్పష్టమైన సమాచారం అందించనున్నారు. అవసరమైతే వెంటనే చర్యలు కూడా తీసుకోనున్నారు.

అధికారుల స్థాయిలో పరిష్కారం కాని లేదా ఉన్నతస్థాయి జోక్యం అవసరమైన అంశాలే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని వ్యవస్థ రూపొందించారు. దీంతో కలెక్టర్ వద్దకు చేరే ప్రతి ఫిర్యాదు ముందస్తు పరిశీలనతో ఉండటమే కాకుండా సమస్య పరిష్కార ప్రక్రియ వేగవంతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

ఈ మార్పుల వల్ల శాఖల మధ్య సమన్వయం పెరగడంతో పాటు ప్రజలు కార్యాలయాల చుట్టూ అనవసరంగా తిరగాల్సిన అవసరం తగ్గుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సోమవారం ప్రజావాణిలో మొత్తం 61 ఫిర్యాదులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగ సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**నాగర్‌కర్నూల్, మే 25 (నిజాయితి):** నాగర్ కర్నూల్ జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ హామీ ఇచ్చారు. సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసిన దివ్యాంగుల ప్రతినిధులు తమ సమస్యలను వివరించి పలు కీలక డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వారిని తన ఛాంబర్‌లోకి ఆహ్వానించి కూర్చోబెట్టి వారి సమస్యలను ఓపికగా విన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో దివ్యాంగులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రతినిధులు కోరారు.

ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్లలో 5 శాతం రిజర్వేషన్, డబుల్ బెడ్‌రూమ్ గృహాల కేటాయింపులో 5 శాతం వాటా, అలాగే ఆర్థికంగా వెనుకబడిన దివ్యాంగ కుటుంబాలకు అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు.

దివ్యాంగుల సమస్యలు సాధారణ ప్రజావాణిలో పూర్తిగా వినిపించుకునే అవకాశం లేకపోవడంతో, ప్రత్యేకంగా దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని కూడా ప్రతినిధులు కలెక్టర్‌ను అభ్యర్థించారు. సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులను వారు నేరుగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

వారి సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. వారికి అందాల్సిన హక్కులు, సౌకర్యాలు చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్యాంగులు సమాజంలో ఆత్మగౌరవంతో జీవించేందుకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

వినతిపత్రంలోని అంశాలను సంబంధిత శాఖాధికారులతో సమీక్షించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూమ్ గృహాల కేటాయింపులో దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అలాగే అంత్యోదయ కార్డుల మంజూరుపై కూడా పరిశీలన చేపడతామని చెప్పారు.


ప్రత్యేక ప్రజావాణి నిర్వహణ అంశంపై కూడా సానుకూలంగా స్పందించిన కలెక్టర్, దివ్యాంగుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కలెక్టర్ స్పందనపై దివ్యాంగుల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యలను ఓపికగా విని భరోసా కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దివ్యాంగ ప్రతినిధులు రాజశేఖర్ కృష్ణయ్య, నారాయణమ్మ, మంగమ్మ, దేవేందర్ శంకర్, విజయ్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు

# 31న ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ పట్టణ ఎన్నికలు

## 27న నామినేషన్ల స్వీకరణ : జిల్లా కన్వీనర్ మాచిపెద్ది శివకుమార్



**నాగర్‌కర్నూల్, మే 25 (నిజాయితి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 31న ఆర్యవైశ్య మహాసభ పట్టణ ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య మహాసభ జిల్లా కన్వీనర్ మాచిపెద్ది శివకుమార్ తెలిపారు.

సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల పోలింగ్ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ నెల 27న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు నామినేషన్ పత్రాల పరిశీలన నిర్వహించి, సాయంత్రం 5 గంటలకు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నట్లు వివరించారు.

అలాగే 28న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్ల ఉపసంవరణకు అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు.

ఈ నెల 31న పోలింగ్ ముగిసిన అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి విజయం సాధించిన అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలిపారు.

ఆశావాహులు నిర్ణీత తేదీల్లో నామినేషన్ పత్రాలు దాఖలు చేయాలని మాచిపెద్ది శివకుమార్ కోరారు.

# ప్రజావాణికి 99 ఫిర్యాదులు



**గద్వాల, మే 25 (నిజాయితి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ అధికారులకు సూచించారు.

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 99 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తో పాటు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి
లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పి.పి.సి సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, మే 25 (నిజాయితి):** మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట్ మండలం వేముల లో పి.పి.సి సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తనిఖీ చేశారు.

అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం మూసాపేట మండలంలోని వేముల గ్రామం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ( పి.పి.సి) జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, హైదరాబాద్ నుండి వచ్చిన పౌర సరఫరాల డైరెక్టర్ జి . వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల కొనుగోలు చేసిన ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని పి.పి.సి సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రం లో నింపి ఉన్న గన్నీ సంచులను మిల్లులకు ఎందుకు తరలించలేదని అధికారులను ప్రశ్నించారు. సరిపడా రవాణా వాహనాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఆలస్యం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు.

దీని పై స్పందించిన కలెక్టర్ జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్‌లకు అదనపు లారీలను వెంటనే ఏర్పాటు చేసి ధాన్యం సంచులను తక్షణమే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మిల్లుల వద్ద కూడా ధాన్యం సంచుల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ట్రక్ షీట్ వివరాలను ఓపిఎంఎస్ యాప్‌లో ఆలస్యం చేయకుండా అప్‌లోడ్ చేయాలని సూచించారు. రైతులకు చెల్లింపులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మూసాపేట మండలంలో ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని నాలుగు కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 420 మంది రైతుల నుంచి 2,617.2 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. మరో మూడు నుంచి నాలుగు రోజుల్లో సుమారు 3,000 ధాన్యం బస్తాలు కొనుగోలు చేసే అవకాశం ఉందని వివరించారు.

కార్యక్రమంలో ఎస్.పి డి. జానకి, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ , మూసాపేట్ మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి.

## - అదనపు కలెక్టర్ నర్సింగరావు





**గద్వాల, మే 25 (నిజాయితి):** జిల్లా ప్రజలకు తాగునీటిని అందిస్తూనే పారిశుద్ధ్యంపై కూడా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.

మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో డిస్టిక్ వాటర్ శానిటేషన్ మిషన్ పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ జల జీవన్ మిషన్ ప్రకారం ప్రతి కుటుంబానికి అవసరమైనన్ని నీటిని సరఫరా చేయాలని, జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలతోపాటు మునిసిపాలిటీల లోని గృహ అవసరాలకేకాక, విద్యాసంస్థలు, వైద్యశాలలు వంటి ప్రభుత్వ విభాగాలకు కూడా నల్ల కనెక్షన్లు ఇవ్వడం జరుగుతోందన్నారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తారన్నారు. స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలకు కూడా కృషి చేస్తున్నట్లు తెలిపారు. వసతి గృహాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలలో మురుగు వ్యవస్థ నిర్వహణకు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. వ్యర్థాలను రీసైక్లింగ్ చేసేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, డి డబ్ల్యు ఓ సునంద, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం
మే 26, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



### మహిళలకు గుడ్ న్యూస్

# ఇకపై ఉమెన్ పెట్రోల్ బంక్స్

మొదటి పేజి తరువాయి

ఎ ా ట ి ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అ ని ు నియోజకవర్గాలకు విస్తరించాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు సెర్ఫ్ ఆధ్వర్యంలో చమురు సంస్థలతో చర్చలను కూడా ప్రభుత్వం వేగవంతం చేస్తోంది.
తెలంగాణలోని సాధికారత, మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక స్థితిగతులను పెంపొందించే దిశకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ప్రభుత్వం తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే మహిళా సమాఖ్యల ద్వారా పెట్రోల్ బంక్‌లను ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. అవి విజయవంతంగా నడుస్తుండడంతో వాటిని రాష్ట్రంలోని అన్ని నియోగజకవర్గాలకు విస్తరించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అన్ని నియోజకవర్గాల్లోనూ మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో పెట్రోలు బంకులను ఏర్పాటు చేయాలని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇందుకు సంబందించిన కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసిన సెర్ఫ్ పనులను మరింత వేగవంతం చేసింది.

మహిళలకు అదిరిపోయే గుడ్‌న్యూస్.. ఇకపై అన్ని నియోజకవర్గాల్లో ఉమెన్ పెట్రోల్ బంక్స్! రాష్ట్రంలో మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం సూపర్ గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాల్లో ఇప్పటికే మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌లను ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. ఇకపై వాటిని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాలకు విస్తరించాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు సెర్ఫ్ ఆధ్వర్యంలో చమురు సంస్థలతో చర్చలను కూడా ప్రభుత్వం వేగవంతం చేస్తోంది.
మహిళలకు అదిరిపోయే గుడ్‌న్యూస్.. ఇకపై అన్ని నియోజకవర్గాల్లో ఉమెన్ పెట్రోల్ బంక్స్!
తెలంగాణలోని సాధికారత, మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక స్థితిగతులను పెంపొందించే దిశకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ప్రభుత్వం తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే మహిళా సమాఖ్యల ద్వారా పెట్రోల్ బంక్‌లను ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. అవి విజయవంతంగా నడుస్తుండడంతో వాటిని రాష్ట్రంలోని అన్ని నియోగజకవర్గాలకు విస్తరించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అన్ని నియోజకవర్గాల్లోనూ మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో పెట్రోలు బంకులను ఏర్పాటు చేయాలని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇందుకు సంబందించిన కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసిన సెర్ఫ్ పనులను మరింత వేగవంతం చేసింది.
ప్రస్తుతం ప్రభుత్వం ప్రయోగాత్మకంగా మహిళా సమాఖ్యల ఆద్వరంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌లు సక్సెస్‌ఫుల్‌గా నడుస్తుండడంతో రాష్ట్రం వ్యాప్తంగా మరో 39 ప్రాంతాలలో కొత్త గా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే వాటి ఏర్పాటుకు సంబంధించిన పనులు సైతం వేగంగా జరుగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో బంకుల ఏర్పాటు ప్రముఖ ఆయిల్ కంపెనీలైన ూజూ, ×ూజూ, ధ్రూజూతో సెర్ఫ్ చర్చలు జరిపింది. ఈ ఆయిల్ కంపెనీల సహకారంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తోంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో భూసేకరణ ప్రక్రియ, లీజు ఒప్పందాలు, లేఅవుట్ల రూపకల్పనకు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి.
ఆదిలాబాద్, వికారాబాద్, వనపర్తి, ఖమ్మం, కుమురంభీం, హనుమకొండ జిల్లాల్లో ఇప్పటికే స్థలాన్ని గుర్తించడం, నిర్మాణ పనులు స్టార్ట్ చేయడం కూడా జరుగుతుంది. ఇక కరీంనగర్ జిల్లాలో బంక్‌ల ఏర్పాటుకు చీూజలు లభించగా.. కామారెడ్డి, సూర్యాపేట, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఇప్పటికే లీజు ఒప్పందాల ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. మరికొన్ని ప్రాంతాల్లో చీనూ×, ఫైర్, పోలీస్, మున్సిపల్, రెవెన్యూ శాఖల నుంచి నుంచి అనుమతులు తీసుకునే పలనులు జరుగుతున్నాయి. వీటిని

# ఘనంగా మహిళా వారోత్సవాలు ప్రారంభం.

కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు. అధికంగా ప్రాసెస్ చేసిన పదార్థాలను, ఎక్కువ కొవ్వు, చక్కెర, ఉప్పు, నూనెలు ఉండే ఆహారాన్ని తగ్గించాలన్నారు.

మొదటి పేజి తరువాయి

రోజు తగినంత నీరు తాగాలని, కృత్రిమ శీతల పానీయాలను తీసుకోవడం సరికాదని మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ఆరోగ్యకరమైన పానీయాలను తీసుకోవాలన్నారు.



శరీరానికి ఎండ తగిలితే అవసరమైనంత విటమిన్ డీ లభిస్తుందన్నారు. రోజుకు 8 గంటల నిద్ర అవసరమని, మొబైల్, టీవీలను చూడడం తగ్గించాలన్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు యోగ, వ్యాయామం, క్రీడలు కూడా దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద, పలువురు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### నాగర్‌కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి సీతక్కతో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి భేటీ

# జూన్ 3న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

మొదటి పేజి తరువాయి



ఉత్తర్వులు (శాంక్షన్ ఆర్డర్స్) ఇవ్వాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

**ముఖ్యమైన అభ్యర్థనలు:**
సిర్సవాడ బ్రిడ్జ్ శంకుస్థాపన: ₹20.20 కోట్ల భారీ వ్యయంతో మంజూరైన ప్రతిష్టాత్మక సిర్సవాడ గ్రామ వంతెన (బ్రిడ్జ్) నిర్మాణ పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని మంత్రిని కోరారు.
**మహిళా శక్తి భవన ప్రారంభోత్సవం:**
నాగర్‌కర్నూల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 'మహిళా శక్తి భవనం' ప్రారంభోత్సవానికి సమయం కేటాయించాలని అభ్యర్థించారు.

మంత్రి సీతక్క సానుకూల స్పందన జూన్ 3న పర్యటన:
ఎమ్మెల్యే విజ్ఞప్తులపై గౌరవ మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గ రోడ్లు, భవనాల నిధుల మంజూరుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, వచ్చే జూన్ 3వ తేదీన స్వయంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో పర్యటించి, సిర్సవాడ బ్రిడ్జ్ శంకుస్థాపనతో పాటు నాగర్‌కర్నూల్ మహిళా శక్తి భవనాన్ని ప్రారంభించేందుకు ఆమె అంగీకారం తెలిపారు.
ఈ భేటీతో నాగర్‌కర్నూల్ నియోజకవర్గ గ్రామీణ ప్రాంతాల రోడ్డు

# ఇందిరా మహిళా శక్తితో మహిళలు సంపద సృష్టికర్తలుగా మారి ఆర్థికంగా ఉన్నత స్థానానికి ఎదగాలి

## దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

**వనపర్తి, మే 25 (నిజాయితి) :** ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొత్తకోటలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

కలెక్టర్ ఎమ్మెల్యే చేతుల మీదుగా 33 మందికి కళ్యాణ లక్ష్మి, ఇద్దరికీ షాది ముబారక్ చెక్కుల పంపిణీ

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు సంపద సృష్టికర్తలుగా మారి, ఉన్నత స్థాయికి ఎదగాలని సీఎం రేవంత్ ఆశయమని మహిళలు దిశగా ముందుకెళ్లాలని దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.

సోమవారం కొత్తకోట మండలం విలియం కొండ గ్రామ శివారులోని ఫంక్షన్ హాల్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మహిళా శక్తి వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
కార్యక్రమంలో కొత్తకోట మండలానికి చెందిన 33 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అదేవిధంగా ఇద్దరు లబ్ధిదారులకు షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు సంపద సృష్టికర్తలుగా మారి, ఉన్నత స్థాయికి ఎదగాలని సీఎం రేవంత్ ఆశయమని మహిళలు దిశగా ముందుకెళ్లాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా కోటి మంది మహిళలని కోటీశ్వరుని చేయడమే సీఎం రేవంత్ లక్ష్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులను, బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని, మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే మహిళల కోసం ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాల సభ్యురాళ్లకు ప్రమాద బీమా, 200 యూనిట్ల ఉచిత కరెంటు సహా ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని, అదేవిధంగా రాబోయే రోజుల్లో పాఠశాలల్లో విద్యార్థులకు మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా అమలు చేయనుందని తెలిపారు.
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా శక్తి వారోత్సవాల్లో భాగంగా నేడు మీరాశి పల్లి గ్రామ శివారులో మహిళా సంఘాల ద్వారా ఎకరా స్థలంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో పెట్రోల్ బంకు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కొత్తకోట మదనాపూర్ మండలం మహిళా సమాఖ్యల ద్వారా రెండు ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి నడపడం జరుగుతుందని వాటికి ఈ రోజే ప్రారంభం చేయడం జరిగిందని తెలిపారు.

కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సాధికారతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని లక్ష్యంతో కొత్తకోట మదనాపూర్ మండలాల సమాఖ్యల ద్వారా రెండు బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీలో నడపడం జరుగుతుందని తెలిపారు. ఇదే కాకుండా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు అనేక ఉపాధి వ్యాపార అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేశారు. ఏదైనా వ్యాపారంపై ఆసక్తి కలిగిన మహిళలు ఉంటే వారు ముందుకు వస్తే ప్రభుత్వం శిక్షణ ఇప్పించి వ్యాపారం పెట్టించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.

కార్యక్రమంలో కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సునీత పల్లవి, డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.







Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangana - 509209, Publisher, Owner And Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com Ph 9441946907

# ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోంది- ద్రవ్యోల్బణ మనిషి మోదీ





**న్యూ ఢిల్లీ :**ఇంధన ధరల పెంపుపై కాంగ్రెస్ మండిపడింది. ఈ రోజువారీ దోపిడీ వల్ల ఎవరు లబ్ధి పొందు తున్నారని ప్రశ్నించింది. సామాన్య ప్రజల పొదు పును తగలబెట్టడానికి, మోదీ ప్రభుత్వం పెట్రో ల్ చల్లిందని విమర్శించింది. గత 10 రోజుల్లో ఇంధన ధరలను పెంచడం ఇది నాలుగోసారని ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశాన్ని దోచుకోవడం వల్ల రైతులు, చిన్న పరిశ్రమలు, సమాజంలోని ప్రతి వర్గం నష్టపోతున్నారని ఆరోపించింది. 'ద్రవ్యోల్బణ మనిషి మోదీ': రాహుల్ప్రభుత్వం పౌరుల జేబులను "నిశ్శబ్దంగా దోచుకుంటోం ది" కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఎన్నికల సమయ ంలో ఇంధన ధరలను అదుపులో ఉంచినప్ప టికీ, ఇప్పుడు వాటిని విడతల వారీగా పెంచుతు న్నారని, ఇకపై అవి మరింత పెరుగుతూనే ఉం టాయని ఆయన ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని 'ద్రవ్యోల్బణ మనిషి మోదీ' అని అభివర్ణిస్తూ, రానున్న 'ఆర్థిక తుపాను' గురించి తాను గతంలోనే హెచ్చరించానని, అయితే ఆ సమయంలో ప్రధానమంత్రి ఎన్నికల ప్రచారంపైనే దృష్టి సారించారని ఆయన ఆరోప ించారు. ఇంధన దోపిడీ ఇంకా ముగియ లేదుఇంధన దోపిడీ రోజువారీ దాడి ఇంకా ముగియలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్లో పోస్ట్ చేశారు. 2004, 2014 మధ్య యూపీఏ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ చమురు ధరలు 175.34 శాతం పెరిగాయని ఖర్గే వెల్లడించారు. అదే మోదీ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ చమురు ధరలు, ఒక్క సెంట్ కూడా పెరగలేదన్నారు. అయినప్పటికీ మోదీ ప్రభుత్వం 2014లో లీటరుకు 71.41 రూపాయలుగా ఉన్న పెట్రోల్ ధరను 2026 నాటికి 102.12 రూపాయలకు పెంచిందన్నారు. అలా మొత్తంగా 43.01 శాతం పెంచిందన్నారు. 67.87 శాతానికి పెరుగుదలడీజిల్ ధరలను లీటరుకు 56.71 నుంచి 95.20 రూపాయలకు పెంచిందని ఖర్గే విమర్శించారు. ఇది 67.87 శాతం పెరుగుదల అని ఖర్గే చెప్పారు. మోదీ ప్రభుత్వం గత 12 ఏళ్లలో ప్రజల నుంచి 43 లక్షల కోట్లను లూటీ చేసిందని అయన దుయ్యబట్టారు. అంటే రోజూ 1,000 కోట్ల రూపాయల చొప్పున దోపిడీ చేసిందని ఆరోపించారు. ప్రజల కంటే లాభాల ఉందని విమర్శించారు. ప్రతి ఇంధన ధరల పెంపు గృహ బడ్జెట్పై మరో దెబ్బ లాంటిదని పేర్కొన్నారు. ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగ ంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ వల్ల నష్టపోతోందని ఖర్గే పేర్కొన్నారు.

## బహిరంగ నమాజ్, జంతుబలి నిషేధం.. సీఎం యోగి కీలక ఆదేశాలు



**లఖ్‌నవూ :** దేశవ్యాప్తంగా బక్రీద్(ఈద్ అల్ అధా) వేడుకలకు సన్నాహాలు జరుగుతున్న వేళ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రం లో శాంతిభద్రతలను కాపాడేందుకు సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. బక్రీద్ సందర్భంగా బహిరంగ ప్రదేశా ల్లో నమాజ్‌ల నిర్వహణ, జంతుబలిని అనుమ తించబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు లఖ్‌న వూలో సోమవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం యోగి పలు సూచనలు చేశారు. ప్రార్థనలు కేవలం మసీదు లు, ఈద్గాహ్‌ల పరిధిలోనే జరగాలని.. రోడ్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో అనుమతి ఉండదని తెలిపారు. ఒకవేళ అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే పరిస్థితి ఉంటే షిఫ్టుల్లో నమాజ్ నిర్వహించాలని సూచించారు. అలాగే.. జంతుబలి విషయంలోనూ కఠిన నిబంధనలు అమలు చేయాలని యోగి సర్కార్ నిర్ణయించిం ది. బహిరంగ ప్రదేశాల్లో కుర్బానీ పూర్తిగా నిషేధమని, ప్రభుత్వం నిషేధించిన జంతువుల ను బలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చింది. కుర్బానీ అనంతరం కూడా పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, సరైన పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిం చింది. బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖను అప్రమత్తం చేశారు సీఎం యోగి. రాష్ట్రంలోని సున్నిత ప్రాంతాలు, ఈద్గాహ్‌లు, మసీదుల వద్ద అదనపు భద్రతా బలగాలను మోహరించాలని ఆదేశించారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అల్లర్లకు ప్రేరేపించే వ్యక్తులపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు.

## అస్సాం అసెంబ్లీలో ఉమ్మడి పౌరస్మృతి బిల్లు



**గౌహతి:** ఉమ్మడి పౌరస్మృతి బిల్లుఅస్సాం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. బహుభార్యత్వాన్ని నిషేధించాలని, లివిన్ రిలేషన్లను రిజిస్టర్ చేయాలని, పెళ్లి.. విడాకులు, వారసత్వం అంశాల్లో ఒకేరకమైన విధానాన్ని పాటించాలన్న ఉద్దేశంతో కేంద్ర సర్కారు యూసీసీ బిల్లును తీసుకువస్తున్నది. అయితే ఇటీవల ప్రభుత్వ ఏర్పాటు తర్వాత హిమంత బిశ్వ శర్మ సర్కారు తొలి క్యాబినెట్ భేటీలో ఆ బిల్లకు క్లియరెన్స్ ఇచ్చింది. అయితే అస్సాంలో జీవిస్తున్న షెడ్యూల్ తెగల ప్రజలు ఈ బిల్లు వర్తించదు. సీఎం హిమంత బిశ్వ శర్మ తరపున మంత్రి అతుల్ బోరా ఈ బిల్లును ప్రవేశపెట్టారు. యూసీసీ బిల్లును ప్రవేశపెట్టిన రాష్ట్రాల్లో అస్సాం మూడవ రాష్ట్రంగా నిలిచింది. ఇటీవల ఉత్తరాఖండ్, గుజరాత్ రాష్ట్రాలు కూడా ఈ బిల్లును ప్రవేశపెట్టాయి. పెళ్లి, విడాకులు, వారసత్వం, సహజీవనం లాంటి చట్టాలను సరళతరం చేయాలని, రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆ న్యాయం పరిధిలోకి రావాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు తెలుస్తోంది. యూసీసీ ప్రకారం పురుషులు పెళ్లి చేసుకోవాలంటే కనీసం 21 ఏళ్లు ఉండాల్సిందే, మహిళలకు ఆ ఏజ్‌ను 18గా ఫిక్స్ చేశారు. హక్కుల లభించే ఉద్దేశంతో పెళ్లిళ్లు, విడాకుల రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయనున్నారు

## నీట్-యూజీ 2026 పేపర్ లీక్ కేసుపై సుప్రీంకోర్టులో విచారణ



**న్యూ ఢిల్లీ :**దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్–యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. గతంలో జరిగిన నీట్ పేపర్ లీక్ ఘటనల నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఎలాం టి గుణపాఠాలు నేర్చుకోలేదని వ్యాఖ్యాని ంచింది. ఈ వ్యవహారానికి సంబంధించిన పిటి షన్లపై సోమవారం విచారణ చేపట్టిన ధర్మా సనం కేంద్ర ప్రభుత్వం, ఎన్టీఏ, సీబీఐలకు నోటీ సులు జారీ చేసింది. జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ అలోక్ ఆరాధే నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. గతంలో కూడా ఇదే అంశం సుప్రీంకోర్టు దృష్టికి వచ్చిందని, అప్పట్లో కోర్టు సూచనల మేరకు మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశారని గుర్తుచేసింది. ఆ కమిటీ ఇచ్చిన సిఫారసులు అమలయ్యాయా లేదా అన్న విషయంపై ఎన్టీఏ పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. గురువారం లోపు ఆ నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నా యి. "ఇది బాధాకరం. గత ఘటనల నుంచి వారు ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదు. ఈ అం శం ఇప్పటికే కోర్టు ముందుకు వచ్చింది. అప్ప ట్లో ఒక కమిటీ ఏర్పాటైంది. ఆ కమిటీ పలు సూచనలు చేసింది. ఇప్పుడు ఆ సూచనల అమ లుపై స్పష్టత కావాలి" అని కోర్టు పేర్కొంది. ఈ వ్యవహారంపై ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా), యునైటెడ్ డాక్టర్స్ ఫ్రంట్ (యూడీఎఫ్) సహా పలు సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. నీట్ పరీక్ష నిర్వహణలో వరుసగా జరుగుతున్న లోపాలు, ప్రశ్నపత్రాల లీకేజీలు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతు న్నాయని పిటిషనర్లు వాదించారు. ఈ నేపథ్యం లో ఎన్టీఏను పూర్తిగా పునర్వ్యవస్థీకరించాలని లేదా దాని స్థానంలో స్వతంత్ర, పారదర్శక సంస్థను ఏర్పాటు చేయాలని కోర్టును కోరారు. ఈ ఏడాది మే 3న నిర్వహించిన నీట్–యూజీ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయ్యిందన్న ఆరోపణలు వెలుగులోకి రావడంతో వ్యక్తమయ్యాయి. ఈ పరీక్షను ఎన్టీఏ నిర్వహించింది. అయితే లీక్ ఆరోపణలు తీవ్రరూపం దాల్చడంతో మే 12న పరీక్షను రద్దు చేశారు. ప్రస్తుతం ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాదులు కోర్టులో కీలక వాదనలు వినిపించారు. ఇప్పటికే 22 లక్షలకుపైగా విద్యార్థులు ఈ వ్యవస్థపై నమ్మకం కోల్పోయా రని పేర్కొన్నారు.

వరుసగా జరుగు తున్న లీక్ ఘటనలు విద్యార్థుల ప్రాథమిక హక్కులపై నేరుగా దాడి చేసినట్లేనని వాదిం చారు. పరీక్షల పారదర్శకతను కాపాడేందుకు తక్షణ చర్యలు అవసరమని తెలిపారు. ఇంకా, మళ్లీ నిర్వహించే పరీక్షలను ఒక హైపవర్ కమిటీ పర్యవేక్షణలో నిర్వహించాలని పిటిషనర్లు కోరారు. ఆ కమిటీలో మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని ఛైర్మన్‌గా నియమించాలని, సైబర్ సెక్యూరిటీ నిపుణుడు, ఫోరెన్సిక్ శాస్త్రవేత్తలను సభ్యులుగా చేర్చాలని విజ్ఞప్తి చేశారు. దీంతో భవిష్యత్తులో ఇలాంటి లీకేజీలు జరగకుండా అడ్డుకోవచ్చని అభిప్రాయపడ్డారు అదేవిధంగా, గతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి మాజీ ఇస్రో ఛైర్మన్ కె. రాధాకృష్ణన్ నేతృత్వం వహించిన విషయాన్ని కోర్టు గుర్తుచేసింది. ఆ కమిటీ సూచనల అమలు పై కూడా వివరాలు ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. "కోర్టు ఇచ్చిన ఆదేశాల అమలు పరిస్థితిని తెలియ జేస్తూ మానిటరింగ్ కమిటీ ఛైర్మన్‌గా కె. రాధాక ృష్ణన్ నివేదిక సమర్పించాలి" అని పేర్కొంది. నీట్ పరీక్ష నిర్వహణలో పారదర్శకత, భద్రత అంశాలు మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు వచ్చాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు వైద్య విద్య ప్రవేశాల కోసం ఈ పరీక్ష రాస్తుంటారు. ఇలాంటి కీలక పరీక్షల్లో వరుసగా లీక్ ఆరోపణలు రావడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన పెంచుతోంది. ఇప్పటికే ఈ అంశంపై రాజకీయ విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. మరోవైపు, పరీక్షా విధానాన్ని పూర్తిగా డిజిటల్, సురక్షిత పద్ధతిలోకి మార్చాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసులో గురువారం మళ్లీ విచారణ జరగనుంది. అప్పటికి ఎన్టీఏ సమర్పించే అఫిడవిట్, కేంద్ర ప్రభుత్వం స్పందనపై సుప్రీంకోర్టు తదుపరి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# విజయ్ ప్రభుత్వం రెండేళ్లకు మించి ఉండదు.. అలా చేయమంటూ ఉదయనిధికి స్టాలిన్ సలహా



**చెన్నై:** జోసెఫ్ విజయ్ నాయకత్వంలో తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వ మనుగడపై మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. టీవీకే సర్కారు రెండేళ్లు కూడా కొనసాగదని స్టాలిన్ జోస్యం చెప్పారు. జరిగిన డీఎంకే యువజన విభాగం నిర్వాహకుల సమావేశంలో స్టాలిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితులకు అనుగు ణంగా యువజన విభాగం సోషల్ మీడియాలో చురుకుగా ఉండాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని స్టాలిన్ పిలుపునిచ్చారు. సొంతంగా కంటెంట్ క్రియేట్ చేసేలా యూత్ వింగ్‌క వర్క్‌షాపులను నిర్వహిం చాలని ఉదయనిధి స్టాలిన్‌కు డీఎంకే అధినేత సలహా ఇచ్చారు. సినీ గ్లామర్ వల్లే టీవీకే టీవీకే గెలిచిందని, ఇది రాజకీయ చైతన్యం ఏ మాత్రం కాదని అన్నారు. ఈ ఆకర్షణ తాత్కాలికమేనని, ఈ సర్కారు రెండేళ్లు కూడా కొనసాగదని వ్యాఖ్యానించారు. తల్లిని పిల్లలు వెతికినట్టు జనం కొద్దిరోజుల్లో డీఎంకేను వెతుక్కుంటూ వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికి కొద్ది రోజుల ముందు కూడా విజయ్ ప్రభుత్వం ఎక్కువ రోజులు అధికారంలో ఉండరని, మధ్యంతర ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని డీఎంకే కార్యకర్తలకు పిలుపునిచ్చిఎక్కువ రోజులు అధికారంలో ఉండరని, న సంగతి తెలిసిందే. డీఎంకే యూత్ విభాగం కార్యదర్శి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ దాటకుండా తమ కూటమిలోని పార్టీల దయాదాక్షిణ్యాలతోనే టీవీకే అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. తమ మిత్రపక్షాలు కొన్ని స్టాలిన్ అనుమతితో విజయ్‌కు మద్దతు ఇస్తే.. రెండు దశాబ్దాలు తమతో కలిసున్న కాంగ్రెస్ మాత్రం వెన్నుపోటు పొడిచిందని ఉదయనిధి విమర్శించారు. దేశంలో బీజేపీ గెలవడానికి మోదీ, అమిత్‌షా కారణమని ఇన్నాళ్లు భావించామని, నిజానికి కాంగ్రెస్సే కారణమనే విషయం ఇప్పుడు తెలిసిందని దుయ్యబట్టారు. తమిళనాడులో డీఎంకే వల్లే కాంగ్రెస్‌కు ఐదు ఎంపీ సీట్లు వచ్చాయని, ఇప్పుడేమో పదవుల కోసం చెప్పా పెట్టకుండా కూటమి నుంచి వెళ్లిపోయిందని ఆరోపించారు. కనీస కృతజ్ఞత, నాగరికత లేని కాంగ్రెస్ పార్టీని ఇకపై నమ్మబోమని, వారికి ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని తమిళనాడు ప్రతిపక్ష నేత మండిపడ్డారు.

## సుప్రీంకోర్టులో నేషనల్ హైవేస్ అథారిటీకి గట్టి ఎదురుదెబ్బ!




**న్యూఢిల్లీ, మే 25:** భూ వివాదంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా×)కు సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై 'స్టే' ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. భూములు కోల్పోయిన యజమానులు పెంచిన నష్ట పరిహారాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు ఆర్డర్‌పై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు ససేమిరా అంది. యాదాద్రి - వరంగల్ నేషనల్ హైవే భూసేకరణ వివాదంలో భూ యజమానులకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో హైకోర్టు ఆదేశాలు యథాతథంగా సుప్రీంకోర్టు ఉంచినట్లు అయింది. దాంతో రైతులకు భారీ ఉపశమనం కలిగినట్లు అయింది. అలాగే అధికారులు పెంచిన నష్టపరిహార మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చని రైతులకు వెల్లడించింది. నగదు విత్‌డ్రా చేసుకుంటే తర్వాత రికవరీ కష్టమన్న ఎన్‌హెచ్ఏఐ వాదనను ఈ కేసు విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. కేవలం ఆర్థిక భారాన్ని సాకుగా చూపి భూ బాధితులకు అందాల్సిన న్యాయమైన పరిహారాన్ని ఆపలేరని స్పష్టం చేసింది. కోర్టు విధించిన షరతులకు లోబడి పెరిగిన పరిహారం మొత్తాన్ని తెలంగాణ విత్‌డ్రా చేసుకోనున్నారు.

## ఇరాన్‌పై అమెరికా మళ్లీ దాడి చేస్తుందా




**అమెరికా:** ఇరాన్, అమెరికా మధ్య శాంతి చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ విషయంలో ఒక స్పష్టత రావడం లేదు. ఈ నేపథ్యంలోనే తాజాగా ట్రంప్ తన సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ సంచలనంగా మారింది. బాంబును మోసుకెళు తున్న ఒక యుద్ధ విమానం ఫొటోను షేర్ చేశారు ట్రంప్. ఆ ఫొటోపై 'థాంక్యూ ఫర్ యువర్ అటెన్షన్ టు దిస్ మ్యాటర్' అని రాసి ఉంది. యుద్ధ విమానం, ఒక మిస్సైల్ ఫొటో షేర్ చేశాడంటే మళ్లీ ఇరాన్‌పై దాడికి అమెరికా సిద్ధమవుతోం దా అనే సందేహాలు వ్యక్తమ వుతున్నాయి. ఒక పక్క ఇరాన్‌తో అమెరికా చర్చలు కీలక దశలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. త్వరలోనే ఇరు దేశాల మధ్య ఒక ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు తెలు స్తోంది. ఇరాన్ డిమాండ్లను అమెరికా అంగీకరి ంచిందని, అమెరికా డిమాండ్లకు కూడా ఇరాన్ తలొగ్గిందని సమాచారం. దీంతో రెండు దేశాల మధ్య ఒక ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఇలాంటి తరుణంలో ట్రంప్ చేసిన పోస్ట్ ఆసక్తికరంగా మారింది. అంతకుముందు కూడా ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్ ద్వారా ఇరాన్‌తో చర్చల అంశంపై స్పందించారు. ఇరాన్‌తో చర్చలు, ఒప్పందం విషయంలో తామేమీ తొందరపడటం లేదన్నాడు.

## బీజేడీ రాజ్యసభ ఎంపీ సమంతరాయ్ రాజీనామా, బీజేపీలో చేరే ఛాన్స్



**భువనేశ్వర్:** నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతాదళ్ (దీజీఱ)కు మరో గట్టిదెబ్బ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ దేబాశిష్ సమంతరాయ్ సోమవారంనా డు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను నవీన్ పట్నా యక్‌కు పంపారు. పార్టీలో తనకు తగినంత గుర్తింపు లేకపోవడం, తన సేవలు పార్టీకి అంతగా అవసరం లేకపోవడంతో రాజీనామా చేస్తున్నట్టు అందులో పేర్కొన్నారు. నవీన్ పట్నాయక్‌కు అత్యంత సన్నిహితుడుగా సమంత రాయ్‌కి పేరుంది. రాజీనామా అనంతరం సమం తరాయ్ మాట్లాడుతూ, పార్టీ ప్రాథమిక సభ్యత్వా నికి రాజీనామా చేస్తున్నట్టు బీజేడీ అధ్యక్షుడు నవీన్ పట్నాయక్‌కు ఈరోజు ఉదయమే లేఖ రాశానని చెప్పారు. ఆ వెంటనే రాజ్యసభ వైస్ ఛైర్మన్‌ను కలిసి రాజ్యస సభ్యత్వానికి రాజీనామా లేఖను అందజేసినట్టు చెప్పారు. జాతీయ స్థాయిలో అవిభక్త కటక్ జిల్లాకు, ఒడిశాకు సేవలందించేందుకు రాజ్యస భకు తనను నామినేట్ చేసిన నవీన్ పట్నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమంతరా య్ కంటే ముందు జేడీయూ రాజ్యసభ ఎంపీలు సుజీత్ కుమార్, మమతా మహంతలు ఇటీవల రాజీనా మా చేశారు. అనంతరం బీజేపీ టిక్కెట్టుపై ఇద్దరూ రాజ్యసభకు ఎన్నికయ్యారు. తాజాగా సమంతరాయ్ రాజీనామాతో రాజ్యసభలో బీజేపీ బలం ఐదుగురు సభ్యులకు తగ్గిపోయిం ది. కాగా, సమంతరాయ్ బీజేపీలో చేరే అవకాశాలున్నాయని, ఆయన చేరగానే పార్టీ మద్దతుతో తిరిగి రాజ్యసభకు ఎన్నికవుతారని తెలుస్తోంది. కాగా, సమంతరాయ్ రాజీనామాపై బీజేపీ ఎంపీ రబీంద్ర నారాయణ్ బెహరా మాట్లాడుతూ, ప్రస్తుతం ఒడిశాలో బీజేడీ ఒక్కో వికెట్ కోల్పోతోందని అన్నారు. బీజేడీ హయాంలో సుపరిపాలని అందించలేదని, పార్టీలో అందరూ ఉక్కిరిబిక్కిరవుతున్న పరిస్థితి ఉందని చెప్పారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తోందని అన్నారు. సమంతరాయ్ బీజేపీలో చేరవచ్చని అనుకుంటున్నామని, ఆయన పార్టీలో చేరితో ఆయనకు సంబంధించి పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తాము స్వాగతిస్తామని చెప్పారు.

# రోళ్లు పగిలే ఎండల వెనుక ఉన్న జ్యోతిష రహస్యం- రోహిణి కార్తె విశిష్టత ఇదే!



తెలుగు పంచాంగం ప్రకారం ఒక ఏడాదిలో 27 కార్తెలు ఉంటాయి. పూర్వకాలంలో రైతులు ఈ కార్తెల ఆధారంగానే వర్షాలు అంచనా వేసి పంటలు పండించే వారు. వాతావరణంలో మార్పులు కూడా కార్తెలకు అనుగుణంగానే జరుగుతాయి. పూర్వం మన పెద్దలు కూడా ఏ కార్తెలు ఎలా ఉంటుందో ఠక్కున చెప్పేసే వారు. ఈ క్రమంలో వేసవి కాలంలో వచ్చే రోహిణి కార్తెలో రోళ్లు సైతం పగిలేంత ఎండలు ఉంటాయని వారు ఆ రోజుల్లోనే విశ్లేషించి చెప్పేవారు. మే 25, సోమవారం నుంచి రోహిణి కార్తె ప్రవేశిస్తున్న సందర్భంగా అసలు కార్తెలు ఎలా ఏర్పడతాయి? రోహిణి కార్తె విశిష్టత ఏమిటి? కార్తెలకు వాతావరణ మార్పులకు ఉన్న సంబంధం ఏమిటి? అనే ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం.

కార్తె అంటే ఏమిటి కార్తెలు ఎలా ఏర్పడతాయి?
భారతీయ జ్యోతిషశాస్త్రం, వ్యవసాయ ఆధారిత పంచాంగం ప్రకారం సూర్యుడు ఒక నిర్దిష్ట నక్షత్రంలో సంచరించే కాలాన్ని కార్తె అంటారు. తెలుగు పంచాంగం ప్రకారం మనకు మొత్తం 27 నక్షత్రాలు ఉన్నాయి. సూర్యుడు ఒక్కో నక్షత్రంలో ప్రవేశించి ఆ నక్షత్రంలోనే సుమారు 13 నుంచి 14 రోజుల పాటు ఉంటాడు. ఈ 14 రోజుల కాలాన్ని ఒక కార్తెగా పేర్కొంటారు. సూర్యుడు ఏ నక్షత్రంలోకి ప్రవేశిస్తే ఆ నక్షత్రం పేరుతో కార్తె ఏర్పడుతుంది. ఈ ప్రకారంగా చూస్తేఏడాదిలో మొత్తం 27 కార్తెలు ఉంటాయి.
కార్తెలకు అనుగుణంగా వాతావరణ మార్పులు ఉంటాయా?పూర్వం మన పెద్దలకు శాస్త్రీయ జ్ఞానం అంతగా లేకపోయినా వారి అనుభవంతోనే వాతావరణాన్ని అంచనా వేసి ఈ సమయంలో ఇలా ఉంటుందని కచ్చితంగా చెప్పగలిగే వారు. నేటి ఆధునిక యుగంలో భూతాపం పెరగడం వల్ల వాతావరణంలో కొన్ని అసహజ మార్పులు ఉన్నప్పటికీ ఎక్కువ భాగం వాతావరణం మార్పులు కార్తెలను అనుసరించే ఉండటాన్ని గమనించవచ్చు. ఉదాహరణకు రోహిణి కార్తెలో రోళ్లు పగులుతాయని, వర్షాకాలంలో వచ్చే జ్యేష్ఠ కార్తె జడిపిస్తుందని, మూల కార్తె ముంచెత్తుతుందని ఇలా ఆయా కార్తెల్లో ఏర్పడే వాతావరణ మార్పులను అనుసరించి ఈ సామెతలు పుట్టాయి. ఈ సందర్భంగా అసలు రోహిణి కార్తె విశిష్టత ఏమిటి? ఆ సమయంలో వాతావరణంలో వచ్చే మార్పుల గురించి తెలుసుకుందాం.రోహిణి
తెలుగు పంచాంగం ప్రకారం సూర్యుడు రోహిణి నక్షత్రంలో ప్రవేశించడంతో మొదలయ్యే రోహిణి కార్తె తిరిగి సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించే వరకు దాదాపు 15 రోజుల పాటు కొనసాగుతుంది. రోహిణి కార్తె అనేది హిందూ జ్యోతిష, వ్యవసాయ పంచాంగాల ప్రకారం ఎండలు అత్యంత తీవ్రంగా ఉండే సమయం. ఈ సమయంలో రోళ్లు పగిలేంత ఎండలు, వడగాలులు, ఉక్కపోత ఎక్కువగా ఉంటాయి.
ఈ ఏడాది రోహిణి కార్తె ఎప్పటి నుంచి?
ఈ ఏడాది మే 25 సోమవారం నుంచి రోహిణి కార్తె ప్రారంభమై, తిరిగి జూన్ 7, ఆదివారం వరకు కొనసాగుతుంది. జూన్ 8, సోమవారం నుంచి మృగశిర కార్తె ప్రారంభం అవుతుంది.
రోహిణి కార్తెలో ఎండలు ఎక్కువ ఎందుకు?
రోహిణి కార్తెలో భూమిపై సూర్యకిరణాలు నిటారుగా పడటం వల్ల ఉష్ణోగ్రతలు అమాంతం పెరుగుతాయి. సకల జీవరాశి ఈ తీవ్రమైన వేడిమికి అల్లాడిపోతుంది. వ్యవసాయ రీత్యా వర్షాకాలానికి ముందు నేలను సిద్ధం చేయడానికి, కొన్ని ప్రత్యేక రకాల వరి నార్లు పోయడానికి ఈ కార్తెను వ్యవసాయంలో ముఖ్యమైన కాలంగా భావిస్తారు.
పురాణ విశ్వాసాలువిష్ణు పురాణంలో కూడా రోహిణి కార్తె తీవ్రత గురించిన ప్రస్తావన ఉంది. రోహిణి కార్తె ఎండల తీవ్రతను తట్టుకోవడం సామాన్యం కాదని, ఈ కష్టాన్ని భరించడం వల్ల పూర్వ జన్మ పాపాలు హరించి, దైవానుగ్రహాన్ని పొందవచ్చునని పురాణ వచనం.
భయపెట్టే రోహిణి కార్తె ఎండలు
రోహిణి కార్తెలో సూర్యభగవానుడు భగ భగ మండిపోతూ ఉంటాడు. నాలుగు నెలలుగా వచ్చే వేడి గాలులు ఒక ఎత్తు అయితే, కేవలం రోహిణి కార్తె సమయంలో మాత్రం నేరుగా రోళ్లు పగిలేంత ఎండలు పెరిగిపోతాయి. ఈ పక్షం రోజుల్లో సూర్యుని తీవ్రత తీవ్ర స్థాయికి చేరుకుని, మృగశిర కార్తె నుంచి కొద్ది కొద్దిగా క్రమంగా తగ్గుతుంది.రోహిణి కార్తెలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?ఎండ తీవ్రత అధికంగా ఉండే రోహిణి కార్తెలో వీలైనంత వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నీడ పట్టున ఉండటం మంచిది. ఈ పదిహేను రోజుల పాటు ప్రతిరోజూ సూర్యోదయం సమయంలో సూర్యునికి అర్ఘ్యం సమర్పించి ఆదిత్య హృదయం పారాయణ చేయడం, సూర్య నమస్కారాలు చేయడం వల్ల సూర్యుని అనుగ్రహాన్ని పొందవచ్చు.
ఆరోగ్య ప్రదాతప్రతిరోజూ "ఓం సూర్యాయ నమః" అనే మంత్రాన్ని జపించడం వల్ల ఎండ వల్ల కలిగే అనారోగ్య సమస్యల నుంచి రక్షణ లభిస్తుంది.ఈ దానాలు శ్రేష్ఠం
సూర్య తాపం అధికంగా ఉండే రోహిణి కార్తెలో నీటితో నిండిన కుండను దానం చేయడం, చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ, మంచినీరు పంపిణీ చేయడం అత్యంత పుణ్యప్రదమని శాస్త్రం చెబుతోంది. అలాగే మామిడి పండ్లు, పాదరక్షలు, గొడుగులు దానం చేయడం కూడా మంచిది.గ్రహ దోషాలు తొలగించే శ్రీకృష్ణుని పూజశ్రీకృష్ణుని జన్మ నక్షత్రం రోహిణి నక్షత్రం కాబట్టి సూర్యుడు రోహిణి కార్తెలో సంచరించే రోహిణి కార్తె సమయంలో ప్రతిరోజూ బాల

# బహుభాషా నైపుణ్యంతో మెదడుకు మేలు - అందుకే పిల్లలకు ఎక్కువ భాషలు నేర్పించాలట!



అప్పుడప్పుడే మాటలు నేర్చుకొంటున్న చిన్నారులు స్కూల్లో చేరే వరకు కుటుంబ సభ్యుల మధ్యే ఉంటారు. దీంతో పేరెంట్స్, ఇంట్లో వాళ్లు ఏ భాష మాట్లాడితే దాన్నే అనుకరిస్తుంటారు. స్కూల్?కు వెళ్లడం మొదలు పెట్టిన తర్వాత హిందీ, ఇంగ్లీషు వంటి భాషలు సైతం తమ సిలబస్‌లో భాగంగా నేర్చుకొంటారు. ఈ క్రమంలో కొందరు తాము నేర్చుకొన్న భాషల్లో రాయడం, చదవడం వరకు మాత్రమే పరిమితం అవుతారు. ఇంకొందరు వాటిలో అనర్గళంగా మాట్లాడే నైపుణ్యాల్ని సంపాదించగలుగుతారు. ఇలా బహుళభాషాలు మాట్లాడగలిగే చిన్నారుల్లో, మెదడు చాలా చురుగ్గా పనిచేయడంతో పాటు జ్ఞాపకశక్తీ పెరుగుతుందంటున్నారు నిపుణులు. మరి, ఎక్కువ భాషలు నేర్చుకోవడం వల్ల చిన్నారులకు కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకు మల్టీటాస్కింగ్! : ఈ తరం చిన్నారులు ఎంతో చురుగ్గా ఉంటున్నారు. చిన్నవయసులోనే ఎన్నో కొత్త విషయాలను నేర్చుకొంటున్నారు. ఓ వైపు చదువుకొంటూనే, మరో వైపు తమకు నచ్చిన వ్యాపకాల్లో రాణిస్తున్నారు. అయితే, సాధారణ చిన్నారులతో పోలిస్తే, ఎక్కువ భాషలు నేర్చుకొన్న పిల్లలు మరింత చురుగ్గా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో మనం ఏ భాషలో ప్రశ్న సంధిస్తే తిరిగి అదే భాషలో సమాధానమివ్వగల సామర్థ్యం వారికి ఉంటుందట. ఒకే సమయంలో వేర్వేరు భాషల్లో మాట్లాడినప్పటికీ దానికి తగిన విధంగా వారు మారిపోగలరని పేర్కొంటున్నారు. దీన్నే ఇంగ్లిష్‌లో 'జగ్లింగ్ స్కిల్స్' (జీబస్త్రస్త్రశ్రీఱఅస్త్ర ంఱఅశ్రీశ్రీం) అని పిలుస్తారు. ఇలాంటి వారికి మల్టీ టాస్కింగ్ స్కిల్స్ ఎక్కువగా ఉంటాయట. అంతే కాదు, చిన్నారుల దృష్టిని మరల్చాలని ఇతరులు ప్రయత్నం చేసినప్పటికీ అది సఫలం కాదట. ఇలాంటి పిల్లలు భవిష్యత్తులో మల్టీ మారతారని తెలియజేస్తున్నారు. అంతేకాదు, వెంట వెంటనే విభిన్నమైన పనులు చేయడంలోనూ నేర్పరులుగా రాణిస్తారని వివరిస్తున్నారు. ఎక్కువ భాషలు నేర్చుకొన్న చిన్నారుల్లో ఒకే సమయంలో రెండు పనుల్ని చేయగలిగే సామర్థ్యం పెరుగుతుందని పలు అధ్యయనాల్లో తేలింది.మెదడు చురుగ్గా : భాషలు పనిచేయడానికి సంబంధం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఎలాగంటే, ఒకటి కంటే ఎక్కువ భాషలు నేర్చుకొన్నప్పుడు వాటికి సంబంధించిన పదజాలమంతా బ్రెయిన్?లో నిక్షిప్తమై ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచుతుందట. అంతేకాదు, ఏ భాషనైతే మాట్లాడు తున్నామో, దానికి సంబంధించిన పదజాలాన్ని మాత్రమే ఎంచుకొనేలా మెదడు వేగంగా స్పందిస్తుందని అంటున్నారు. ఇలా మెదడుకు చురుకుదనం అలవాటవుతుందట. దీనికి సంబంధించి నిర్వహించిన వివిధ పోటీల్లో ఒకే భాషపై పట్టున్న వారి కంటే రెండు కంటే ఎక్కువ భాషలు మాట్లాడగలిగే వారు చాలా చురుగ్గా ఉన్నట్లు కొన్ని పరిశోధనల్లో గుర్తించాత్రణ : పిల్లలకు సంతోషమొచ్చినా, కోపమొచ్చినా వారిని నియంత్రించడం కష్టం. కానీ, ఒకటి కంటే ఎక్కువ భాషలు తెలిసిన చిన్నారులు మాత్రం తమ భావోద్వేగాలను తామే నియంత్రించుకునే అవకాశం ఎక్కువగా ఎలాగంటే, ఎక్కువ భాషలు తెలిసిన పిల్లలు ఒక భాషలో మాట్లాడుతున్నప్పుడు దానికి సంబంధించిన పదాలను మాత్రమే చెందిన పదాలు రాకుండా జాగ్రత్త పడతారు. ఈ క్రమంలో ఎలాగైతే ఇతర భాషా పదాలు రాకుండా తమని తాము నియంత్రించుకొంటారో, అలాగే భావోద్వేగాల విషయంలోనూ ప్రవర్తిస్తారని పలు అధ్యయనాల్లో తేలింది. అలాగే వీరిలో ఏకాగ్రత కూడా ఎక్కువగా ఉంటుందట. ఎలాంటి కష్టమైన పనైనా సరే పూర్తి దృష్టి దాని పైనే పెట్టగలరట. అంతేకాదు, తాము అనుకొన్న దాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో ఉండడం బహు భాషా ప్రావీణ్యం ఉన్న చిన్నారుల నైజం. పైగా తాము చేసే పని వినూత్నంగా ఉండాలనీ అనుకుంటారట.

# వ్యాధులు నశింపజేసే కర్కటేశ్వర ఆలయం విశిష్టత- ఒక్కసారి ఈ క్షేత్రాన్ని దర్శిస్తే ఆయురారోగ్యాలు మీ సొంతం!



తమిళనాడులోని కుంభకోణం ఆలయాల నగరంగా విరాజిల్లుతోంది. ఒకటి కాదు, రెండు కాదు, ఏకంగా 2000 ఆలయాలు ఒక్క కుంభకోణంలోనే వెలసి ఉన్నాయంటే ఈ నగరం ఎంత విశిష్టమైనదో తెలుస్తోంది. సాధారణంగా శివాలయం లేని ఊరు ఉండదంటారు. కానీ కుంభకోణంలో ప్రతి వీధిలో ఒక శివాలయం దర్శనమివ్వడం విశేషం. అలాంటి కుంభకోణంలో వెలసిన అతి ప్రాచీనమైన ఒక శివాలయం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**వ్యాధులు నశింపజేసే కర్కటేశ్వరుడు**

ఆలయాల క్షేత్రంగా విరాజిల్లుతున్న కుంభకోణంకు సమీపంలో పవిత్ర కావేరి నదీతీరంలో పచ్చటి పంట పొలాల మధ్యలో తిరుందుదేవన్గుడి ఆలయంలో పరమేశ్వరుడు కర్కటేశ్వరుడిగా వెలసి భక్తుల పాలిట ఆరోగ్య ప్రదాతగా విరాజిల్లుతున్నాడు. నండు కోవిల్?గా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రంలో శివునికి అభిషేకం చేసిన నువ్వుల నూనెను ప్రసాదంగా ఇస్తారు. ఈ నూనెను సేవిస్తే దీర్ఘకాలిక రోగాలు సైతం నయమవుతాయని విశ్వాసం. ఇంతటి మహిమాన్వితమైన ఈ క్షేత్ర స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

**స్థల పురాణం**

పూర్వం దుర్వాస మహర్షి శివ పూజ చేస్తుండగా చూసిన ఓ గంధర్వుడు మహర్షిని చూసి 'మీ నడక పీత నడకలా ఉందని' వేళాకోళం చేశాడు. దానితో అసలే కోపిష్టి అయిన దుర్వాస మహర్షి 'పీతగానే పడి ఉండమని' శపించాడు. దాంతో గంధర్వుడు పశ్చాత్తాపం చెంది మహర్షిని శరణువేడి శాపోపశమనం చెప్పమని ప్రార్థించాడు. అప్పుడు దుర్వాస మహర్షి గంధర్వునితో 'దీక్షగా శివుని ఆరాధిస్తే పీత రూపం తొలగుతుందని' శాపోపశమనం గురించి చెప్పాడు. ఆనాటి నుంచి గంధర్వుడు పీత రూపంలో శివుణ్ణి ఆరాధించసాగాడు.

**ఇంద్రుని శివ పూజ**

ఒకసారి దేవేంద్రుడు 1008 కమలాలతో శివుని పూజించాలని సంకల్పిస్తాడు. ఆ విధంగా ఇంద్రుడు ప్రతిరోజూ 1008 కమలాలతో శివుని పూజించసాగాడు. ఒకరోజు ఇంద్రుడు తెచ్చిన 1008 కమలాల్లో ఒకటి తగ్గుతుంది. ఇలా ఎందుకు జరిగిందని ఇంద్రుడు ఆశ్చర్యపోయి పరిసరాలు గమనించగా పీత ఒక కమలాన్ని శివునికి సమర్పించడాన్ని చూశాడు. అంతే ఇంద్రుడు తన ఆయుధంతో ఆగ్రహంతో పీతపై దాడి చేయబోగా, అది వెళ్లి శివలింగంపై ఉన్న రంధ్రంలో దాక్కుంది. దాంతో ఇంద్రుని ం శివలింగానికి బలంగా తగిలి గాటు పడుతుంది.

**శివుని క్షమాపణ కోరిన ఇంద్రుడు**

తన ఆయుధంతో శివలింగానికి దెబ్బ తగలడంతో ఇంద్రుడు విచారించి శివుని క్షమించమని ప్రార్థిస్తాడు. అంతట భక్తవత్సలుడైన శివుడు ప్రత్యక్షమై దేవేంద్రుడిని అనుగ్రహించడంతో పాటు శివలింగంలో దాగిఉన్న పీతకు కూడా పూర్వపు గంధర్వ రూపాన్ని అనుగ్రహిస్తాడు. పీత అంటే కర్కటానికి శాపవిమోచనం కలిగించాడు కాబట్టి ఇక్కడ శివుడు కర్కటేశ్వరుడుగా పూజలందుకుంటున్నాడు. ఆనాడు శివలింగంపై ఏర్పడిన గాటు, పీత దాక్కున్న శివలింగంపై రంధ్రాన్ని ఈనాటికీ దర్శించవచ్చు.

**చోళరాజును కరుణించిన కర్కటేశ్వరుడు**

ఒకానొక సమయంలో ఈ ప్రాంతాన్ని పరిపాలించిన చోళరాజు అంతుచిక్కని వ్యాధితో బాధపడుతుండేవాడు. రాజ వైద్యులు ఎంత ప్రయత్నించినా రాజు వ్యాధి నయం కాలేదు. అప్పుడు చోళరాజు పరమేశ్వరునికి మొరపెట్టుకోగా శివపార్వతులు మానవ రూపంలో వచ్చి రాజుకు మహిమగల విభూతిని అనుగ్రహిస్తారు. ఆ విభూతి ధరించిన వెంటనే రాజు పరిపూర్ణ ఆరోగ్యవంతుడవుతాడు. రాజు ఆరోగ్యవంతుడు అయిన తక్షణమే శివపార్వతులు అదృశ్యమవుతారు. తరువాత రాజు వారి కోసం ఎంత వెతికించినా దొరకలేదు. వారి జాడ కోసం ఆవేదనతో చింతిస్తున్న చోళరాజుకు 'నీ భక్తికి మెచ్చి నీ జబ్బును నయం చేసాం. పీత నన్ను పూజించిన చోట శివాలయాన్ని నిర్మించు! నన్ను నమ్మి కొలిచిన భక్తుల రోగాలను హరించి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాను' అనే శివ వాణి వినిపించింది.

**తిరుందుదేవన్గుడి ఆలయం ఇలా ఏర్పడింది?**

ఈ విధంగా వినిపించిన శివవాణిని విన్న చోళరాజు సంతోషంతో శివుడు చెప్పినట్లే పీత శివుని పూజించిన చోట గొప్ప శివాలయాన్ని నిర్మించాడు. ఆ క్షేత్రమే తిరుందుదేవన్గుడి ఆలయం. ఈ క్షేత్రాన్ని దర్శించి అక్కడ ప్రసాదంగా లభించే శివుని అభిషేకించిన నువ్వుల నూనెను స్వీకరిస్తే చికిత్సకు లొంగని మొండి వ్యాధులు సైతం నయమవుతాయని విశ్వాసం. పీత పూజించిన క్షేత్రం కాబట్టి ఈ క్షేత్రంలో శివుణ్ణి కర్కటేశ్వరుడు అంటారు.ఎలా చేరుకోవాలి?
తిరుందుదేవన్గుడి ఆలయం ఇలా ఏర్పడింది?
ఈ విధంగా వినిపించిన శివవాణిని విన్న చోళరాజు సంతోషంతో శివుడు చెప్పినట్లే పీత శివుని పూజించిన చోట గొప్ప శివాలయాన్ని నిర్మించాడు. ఆ క్షేత్రమే తిరుందుదేవన్గుడి ఆలయం. ఈ క్షేత్రాన్ని దర్శించి అక్కడ ప్రసాదంగా లభించే శివుని అభిషేకించిన నువ్వుల నూనెను స్వీకరిస్తే చికిత్సకు లొంగని మొండి వ్యాధులు సైతం నయమవుతాయని విశ్వాసం. పీత పూజించిన క్షేత్రం కాబట్టి ఈ క్షేత్రంలో శివుణ్ణి కర్కటేశ్వరుడు అంటారు.

**ఆలయ విశేషాలు**


గర్భాలయంలో శివుడు కర్కటేశ్వరుడిగా పూజలందుకుంటుండగా అమ్మవారు ఇక్కడ అపూర్వ నాయకి అమ్మన్ గా కొలువై ఉన్నారు.

**ఈ రాశి వారికి దోషాలు తొలగించే క్షేత్రం**

పునర్వసు, పుష్యమి, ఆశ్లేష నక్షత్రాల్లో జన్మించిన కర్కాటక రాశి వారికి ఈ క్షేత్రం ఆరోగ్యప్రదాయినిగా, పాప పరిహార క్షేత్రంగా భాసిల్లుతోంది.తమిళనాడులోని కుంభకోణం నుంచి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ తిరుందుదేవన్గుడి ఆలయానికి చేరుకోవడానికి దేశం నలుమూలల నుంచి రైలు, బస్సు సౌకర్యాలున్నాయి. ఒక్క కర్కాటక రాశి వారిని మాత్రమే కాదు అనారోగ్యంతో ఈ క్షేత్రానికి వచ్చిన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతోనే తిరిగి వెళ్తారని ఆలయ అర్చకులు చెబుతారు. ఇంతటి మహిమాన్విత క్షేత్రాన్ని మనం కూడా దర్శించి ఆయురారోగ్యాలు పొందుదాం.
ఓం నమః శివాయ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ఈ మొక్కలతో ఇల్లు చల్లగా ఉంటుందట - మీరూ ఇలా ట్రై చేసి చూడండి!

ఇప్పుడు బయట ఎండ మండిపోతోంది. ఇంట్లోనూ ఉక్కపోత తప్పట్లేదు. దీన్ని నుంచి ఉపశమనం పొందడానికి ఏసీలను తెగ వాడేస్తున్నాం. అలా వాడటం అనేక ఆరోగ్య సమస్యలకు కారణం కావొచ్చంటున్నారు నిపుణులు. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే కొన్ని రకాల మొక్కల్ని పెంచుకుంటే గాలి శుద్ధి, ఆహ్లాదకర వాతావరణంతో పాటు చల్లగా కూడా ఉంటుందని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఇంట్లో ఎలాంటి పెంచుకుంటే మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం!కలబంద : ఎండా కాలంలో ఇంట్లో కలబంద మొక్కల పెంపకం ప్రయోజనకరంగా ఉంటుంది. కేశ సంరక్షణకు, చర్మ సౌందర్యానికి ఉపయోగపడే కలబంద. గది ఉష్ణోగ్రతలను క్రమబద్ధీకరించడంలోనూ ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.వెదురు పామ్ : ఈ మొక్కలు కాంతి తక్కువ ఉన్న పరిస్థితుల్లోనూ పెరుగుతాయి. కాలుష్యాన్ని తొలగించి గాలి తాజాగా, చల్లగా ఉండేలా చేస్తాయి.మీ ఇంట్లో ఇద్దరు పిల్లలున్నారా? - మీరు ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే!బేబీ రబ్బర్ : ఇంట్లో పెంచుకునే అందమైన మొక్కల్లో బేబీ రబ్బర్ ఒకటి. ఈ మొక్కలు గాలిలో టాక్సిన్లు తొలగించి, నాణ్యతను మెరుగుపరిచి వాతావరణాన్ని చల్లగా ఉంచుతాయి. చిన్నగా ఉంటుంది. కాబట్టి, దీన్ని ఇంట్లో ఎక్కడైనా సులభంగా పెంచుకోవచ్చు. రోజూ నీరు పోయాల్సిన అవసరం లేదు. 2010లో టెక్సాస్ ఎ అండ్ ఎం యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం, బేబీ రబ్బరు మొక్కలు



కార్బన్?డయాక్సైడ్ స్థాయిలను తగ్గించడంలో, ఇంట్లో గాలి నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి.ఇంట్లో ఉండే పచ్చని మొక్కలను చూడడం వల్ల కంటికి ప్రశాంతత కలిగి మనసు ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. ఈ మొక్కల్ని వారంలో నాలుగు రోజులు ఇంట్లో, రెండు రోజులు ఆరు బయట పెడితే ఎక్కువ కాలం ఉంటాయి. - ఎం. శ్రీధర్, ఉద్యాన శాఖ, అసిస్టెంట్ డైరెక్టర్
ఫైకస్ : దీన్ని చిన్నపాటి కుండీ లేదా తొట్టెలో ఇంట్లోనే పెంచుకోవచ్చు. ఈ మొక్క గాలిని శుద్ధి చేస్తుంది. ఫార్మాల్డి హైడ్, బెంజీన్, ట్రైక్లోరో ఎథిలీన్ వంటి గాలిలోని కాలుష్యాలను తొలగించడంతో పాటు వేడిని తగ్గించడంలో సాయపడుతుంది.లెమన్?గ్రాస్ : ఆక్సిజన్?తో పాటు యాంటీ ఆక్సిడెంట్లకు గొప్పగా పని చేస్తాయి. ఇవి గాలిని శుద్ధిచేసి పరిసరాలు తాజాగా ఉండేందుకు తోడ్పడతాయి.
ఫెర్న్ : ఎండాకాలంలో ఇంటిని చల్లగా ఉంచగల మొక్క ఇది. నిండా ఆకులతో కనువిందు చేసే ఫెర్న్ గాలిలో తేమను నిలిపే గుణం కలిగి ఉంటుంది. గాలిలోని కార్బన్?డయాక్సైడ్?ను గ్రహించి ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది. ఇంట్లో గాలి నాణ్యతను వె ం ం గ ం వ ం చ డ ం లో న వా సహాయపడుతుంది.స్నేక్ ప్లాంట్ : ఈ మొక్కలు ఫార్మాల్డిహైడ్, బెంజీన్ వంటి టాక్సిన్లను తొలగించడంతో ఇంట్లో గాలి శుభ్రపడుతుంది. ఇది రాత్రిపూట ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.స్పైడర్ ప్లాంట్ : గాలిలో ఉండే కార్బన్?డయాక్సైడ్, ఫార్మాల్డి హైడ్?లను తొలగించడంలో స్పైడర్ ప్లాంట్?లు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇవి గాలిలో తేమను జోడించి ఇల్లంతా చల్లగా ఉండేలా చేస్తాయట.తులసి : తులసి ఇంట్లోని కార్బన్?డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికరమైన కాలుష్య కారకాలను గ్రహించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది రోజులో సుమారు 20 గంటల వరకు ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.

# పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్ ఆశలు ఆవిరి.





ఐపీఎల్ 2026 సీజన్ లీగ్ మ్యాచ్‌లు ముగిసే సమయానికి ఊహించని మలుపులు చోటుచేసుకున్నాయి. వరుసగా రెండోసారి ప్లేఆఫ్స్ చేరి తీరాలని పట్టుదలగా ఉన్న పంజాబ్ కింగ్స్ ఆశలు ఆఖరి నిమిషంలో గల్లంతయ్యాయి. గత సీజన్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో ఏకంగా 11 ఏళ్ల తర్వాత ప్లేఆఫ్స్‌తో పాటు ఫైనల్ చేరిన పంజాబ్, ఈసారి కూడా అదే రేంజ్‌లో టోర్నీని ప్రారంభించింది. కానీ విధి ఆడిన వింత నాటకంలో కేవలం ఒక్క పాయింట్ తేడాతో ప్లేఆఫ్స్ బెర్త్‌ను కోల్పోయింది. సరిగ్గా పంజాబ్ జట్టు టోర్నీ నుంచి అవుట్ అవ్వగానే.. గతంలో శ్రేయస్ అయ్యర్ సోదరి శ్రేష్ఠ అయ్యర్ సోషల్ మీడియాలో పెట్టిన ఒక వీడియో మళ్లీ తెరపైకి వచ్చింది. నాడు ఆమె చేసిన వెటకారం, నేడు పంజాబ్ జట్టుకే శాపం అయి కూర్చుంది.

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభమైన మొదటి నెల రోజులు పంజాబ్ కింగ్స్ ఆడిన ఆట చూసి మిగతా జట్లు వణికిపోయాయి. టోర్నీలో ఆడిన మొదటి 7 మ్యాచ్‌ల్లో ఒక్కటి కూడా పంజాబే. ఆ 7 మ్యాచ్‌ల్లో 6 మ్యాచ్‌లను క్లీన్‌గా గెలిచిన పంజాబ్.. గెలవలేకపోయిన ఏకైక మ్యాచ్ కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=)తో జరగాల్సింది. ఆ మ్యాచ్‌కు వరుణ దేవుడు అడ్డుపడటంతో మ్యాచ్ రద్దయింది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ (1-1 పాయింట్) కేటాయించారు. అప్పట్లో పంజాబ్ ఉన్న ఫామ్‌కు ఆ మ్యాచ్ జరిగి ఉంటే కచ్చితంగా గెలిచేదనే నమ్మకం అందరిలోనూ ఉండింది.

కోల్‌కతాతో మ్యాచ్ రద్దయి రెండు జట్లకు ఒక్కో పాయింట్ రాగానే, శ్రేయస్ అయ్యర్ సోదరి శ్రేష్ఠ అయ్యర్ పంజాబ్ సపోర్టర్లతో కలిసి ఒక సరదా వీడియో చేసింది. ఆ సీజన్ ఆరంభంలో కేకేఆర్ ఆడిన అన్ని మ్యాచ్‌ల్లోనూ ఘోరంగా ఓడిపోయి కనీసం ఖాతా కూడా తెరవలేదు. పంజాబ్‌తో మ్యాచ్ రద్దు కావడం వల్లే కేకేఆర్‌కు మొదటి పాయింట్ దక్కింది. దీంతో శ్రేష్ఠ అయ్యర్ తన స్నేహితులతో కలిసి డాన్స్ చేస్తూ "ఆ ఒక్క పాయింట్‌ను కేకేఆర్‌కు మేమే దానం చేశాం" అంటూ ఇన్ స్టాలో కేకేఆర్ జట్టును విపరీతంగా ట్రోల్ చేసింది. అప్పట్లో ఈ వీడియోపై తీవ్ర విమర్శలు రావడంతో ఆమె డిలీట్ చేసింది. కానీ ఇప్పుడు పంజాబ్ సరిగ్గా ఆ ఒక్క పాయింట్ వల్లే ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకోవడంతో, నెటిజన్లు ఆ పాత వీడియోను బయటకు తీసి శ్రేష్ఠ అయ్యర్, పంజాబ్ కింగ్స్‌ను ఓ రేంజ్‌లో ఆడుకుంటున్నారు.

# పేరులో పొరపాటు.. కట్‌చేస్తే.. డ్రెస్సింగ్ రూంలో నవ్వులు పూయించిన ఛోటా ప్యాకెట్..




హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానంలో మే 22న జరిగిన లీగ్ చివరి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ూ=ఎ) బ్యాటర్లు చెలరేగిపోయారు. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 255 పరుగుల భారీ స్కోరు బోర్డుపై ఉంచింది. అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్‌లతో పాటు ఇషాన్ కిషన్ కేవలం 46 బంతుల్లోనే 79 పరుగులతో మెరుపు హాఫ్ సెంచరీ సాధించాడు. ట్రావిస్ హెడ్, నితీష్ కుమార్ రెడ్డి కూడా కీలక ఇన్నింగ్స్ ఆడటంతో బెంగళూరు (=జదీ) ముందు భారీ లక్ష్యం నమోదైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు జట్టు 200 పరుగులకే పరిమితం కావడంతో, హైదరాబాద్ 55 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి లీగ్ దశను విజయంతో ముగించింది.

డ్రెస్సింగ్ రూమ్‌లో అసలు కథ.. కిషన్ అనుకున్నదొక్కటి, అయినదొక్కటి..!మ్యాచ్ ముగిసిన అనంతరం సన్‌రైజర్స్ హైదరాబాద్ డ్రెస్సింగ్ రూమ్‌లో ఆనాటి మ్యాచ్ అత్యుత్తమ ప్రదర్శనకారుడికి ఇచ్చే అవార్డు వేడుక జరిగింది. తాను ఆడిన మెరుపు ఇన్నింగ్స్‌కుగానూ ఆ అవార్డు తనకే దక్కుతుందని ఇషాన్ కిషన్ పూర్తి నమ్మకంతో ఉన్నాడు. కోచింగ్ సిబ్బందిలో ఒకరు విజేత పేరును ప్రకటిస్తూ 'ఇషాన్...' అని పిలవగానే, కిషన్ ఎంతో గర్వంగా, నమ్మకంతో సీట్లోంచి లేచి నిలబడ్డాడు. కానీ అక్కడే అసలైన ట్విస్ట్ ఎదురైంది.కోచింగ్ స్టాఫ్ పిలిచింది ఇషాన్ కిషన్‌ను కాదు, జట్టులోని మరో ఆటగాడు 'ఈషాన్ మలింగ'ను. ఇద్దరి పేర్ల ఉచ్చారణ ఒకేలా ఉండటంతో కిషన్ పొరబడ్డాడు. అసలు విషయం అర్థం కావడంతో ఇషాన్ కిషన్ సిగ్గుతో ముఖం దాచుకుంటూ మళ్లీ సీట్లో కూలబడ్డాడు. అతని ముఖకవళికలు చూసిన డ్రెస్సింగ్ రూమ్‌లోని మిగతా ఆటగాళ్లు, సిబ్బంది ఒక్కసారిగా పెద్ద పెట్టున నవ్వుతూ సందడి చేశారు.ఇషాన్ కిషన్ బ్యాట్‌తో అద్భుతం చేసినప్పటికీ, బౌలింగ్‌లో ఈషాన్ మలింగ కీలకమైన పాత్ర పోషించాడు. భారీ స్కోర్లు నమోదవుతున్న ఈ మ్యాచ్‌లో మలింగ తన 4 ఓవర్లలో కేవలం 33 పరుగులు మాత్రమే ఇచ్చి వెంకటేష్ అయ్యర్, దేవదత్ పడిక్కల్ లాంటి ఇద్దరు ముఖ్యమైన బ్యాటర్ల వికెట్లు పడగొట్టాడు.

# 15 ఏళ్ల వయసులో హిస్టారికల్ రికార్డు



ఐపీఎల్ 2026 సీజన్‌లో ప్రతి మ్యాచ్ ఒక కొత్త రికార్డుకు వేదికవుతోంది. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్ (==) జట్టుకు ఆడుతున్న 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఈ సీజన్ అంతటా తన బ్యాటింగ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచాడు. అయితే మే 24న ముంబై ఇండియన్స్‌తో వాంఖడే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ బ్యాట్‌తో కాకుండా, తన ఫీల్డింగ్ విన్యాసంతో ఒక అరుదైన ప్రపంచ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు కేవలం ఇంపాక్ట్ ప్లేయర్‌గా మాత్రమే వచ్చి వెళ్లే ఈ లెఫ్ట్ హ్యాండ్ ఓపెనర్, ఈ మ్యాచ్‌లో మాత్రం పూర్తి స్థాయి ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడే అవకాశం దక్కించుకుని దుమ్ములేపాడు.ఈ సీజన్ అంతటా వైభవ్ సూర్యవంశీ కేవలం రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్ చేసేటప్పుడు మాత్రమే ఓపెనర్‌గా క్రీజులోకి వచ్చేవాడు. ఆ తర్వాత ఫీల్డింగ్ సమయానికి అతని స్థానంలో ఒక అదనపు బౌలర్‌ను ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్‌గా జట్టులోకి తెచ్చేవారు. దీనికి ప్రధాన కారణం 15 ఏళ్ల వయసున్న వైభవ్, శారీరకంగా కొంచెం లావుగా ఉండటమే. క్రీజులో రన్స్ తీసేటప్పుడు చురుగ్గానే ఉన్నా.. ఫీల్డింగ్‌లో బౌండరీలు ఆపడానికి, డైవ్‌లు కొట్టడానికి అతను అంతగా ఫిట్‌గా లేడని రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ భావించింది. అందుకే అతనిపై విమర్శలు కూడా వచ్చాయి. కానీ, ముంబైతో జరిగిన లీగ్ చివరి మ్యాచ్‌లో మేనేజ్‌మెంట్ నమ్మకం ఉంచి అతనికి ఫీల్డింగ్ చేసే ఛాన్స్ ఇచ్చింది.ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్ నాల్గో ఓవర్లో నెంద్రే బర్గర్ వేసిన రెండో బంతిని ముంబై బ్యాటర్ ర్యాన్ రికెల్టన్

# రుణాలు తీసుకున్న వారికి బిగ్ రిలీఫ్.. లోన్ రికవరి ఏజెంట్ల ఆటలు ఇక సాగవు..




బ్యాంకు నుంచి రుణం తీసుకున్న తర్వాత ఏజెంట్ల నుంచి తరచూ వచ్చే ఫోన్ కాల్స్‌తో మీరు ఆందోళన చెందుతున్నారా? ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణగ్రహీతలకు ఊరటనిచ్చింది. ఇటీవల రుణ వసూలు పేరుతో వినియోగదారులు దుర్భాష, మానసిక వేధింపులు, శారీరక హింసకు గురైన అనేక ఘటనలు వెలుగులోకి వచ్చాయి. వసూలు ఏజెంట్లు, బ్యాంకు ఉద్యోగుల ఈ ప్రవర్తనను అరికట్టేందుకు ఆర్‌బిఐ ఇప్పుడు ఒక కొత్త ముసాయిదా నియమావళిని విడుదల చేసింది. ఈ కొత్త నిబంధనలో ఏముంది?

ఏజెంట్లు బలాన్ని ఉపయోగించలేరు:రుణ వసూళ్లలో పాల్గొనే రికవరీ ఏజెంట్ల కోసం ఆర్‌బిఐ కఠినమైన నిబంధనలను రూపొందించింది. రుణగ్రహీతనే కాకుండా వారి హామీదారు, బంధువులు లేదా స్నేహితులను శారీరకంగా లేదా మానసికంగా బెదిరించడం. గుర్తు తెలియని నంబర్ల నుండి బెదిరింపు కాల్స్ చేయడం, ఎవరినైనా అవమానించడం లేదా వాటి రికార్డింగ్‌లను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం వంటివి "బలవంతపు/కఠినమైన పద్ధతులు"గా పరిగణించనున్నట్లు కేంద్ర బ్యాంకు స్పష్టం చేసింది. ఇటువంటి చర్యలన్నింటినీ చట్టవిరుద్ధంగా ప్రకటించారు.ఏజెంట్ల పోలీసు ధృవీకరణ తప్పనిసరి:బ్యాంకులు తరచుగా ఎలాంటి సరైన ధృవీకరణ లేకుండా స్థానిక ప్రజలను రుణ వసూలు ఏజెంట్లుగా నియమించుకుంటాయి. ఏజెంట్లు వినియోగదారులను పదేపదే బెదిరించిన, వారిపై శారీరకంగా దాడి చేసిన కేసులు కూడా చాలా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ కొత్త ముసాయిదా నిబంధనల ప్రకారం.. రికవరీ ఏజెంట్లందరికీ పోలీసు వెరిఫికేషన్ తప్పనిసరి చేసింది. నేర చరిత్ర లేదా నేర ప్రవృత్తి ఉన్న వ్యక్తులు రుణ వసూలు ప్రక్రియలో పాల్గొనడానికి వీలు లేదు.×

సర్టిఫికేట్, గుర్తింపు కార్డు తప్పనిసరి:రుణ వసూలు ఏజెంట్లందరూ ఐఐబిఎఫ్ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్) నుండి చెల్లుబాటు అయ్యే ధృవీకరణ పత్రాన్ని కలిగి ఉండటాన్ని ఆర్‌బిఐ తప్పనిసరి చేసింది. అలాగే ఏజెంట్ రుణగ్రహీత ఇంటికి వెళ్ళినప్పుడల్లా, అతను ఏజెన్సీ జారీ చేసిన గుర్తింపు కార్డును చూపించాల్సి ఉంటుంది. ఒకవేళ ఏజెంట్ రుణ వసూలు గురించి కస్టమర్‌తో మాట్లాడితే అతను ఏజెన్సీ గుర్తింపు కార్డు, బ్యాంకు నుండి అధికారిక అధికార పత్రం (లేదా అనుమతి పత్రం), వసూలు నోటీసు కాపీని చూపించాల్సి ఉంటుంది. కస్టమర్ ఇంటికి వెళ్ళడానికి కనీసం ఒక రోజు ముందుగానే ఈ విషయం గురించి కస్టమర్‌కు తెలియజేయడం తప్పనిసరి చేసింది.

# ప్రపంచమంతా అల్లకల్లోలమైనా.. బలంగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ! కారణం అదే!




పశ్చిమ ఆసియా సంఘర్షణ ప్రభావంపై మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ విడుదల చేసిన తాజా నివేదిక భారత ఆర్థిక వ్యవస్థకు మిశ్రమ సంకేతాలను ఇస్తోంది. ఒకవైపు సరఫరా వైపు షాక్‌లు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరుగుతుండగా, మరోవైపు దేశీయ డిమాండ్, ప్రభుత్వ పెట్టుబడులు ఆర్థిక వ్యవస్థకు బలమైన రక్షణగా నిలుస్తున్నాయని నివేదిక స్పష్టం చేసింది. ప్రధానంగా వెస్ట్ ఏసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు చమురు, ఎరువుల సరఫరాను ప్రభావితం చేసే ప్రమాదం ఉంది. దీని వల్ల ద్రవ్యోల్బణం, వాణిజ్య లోటు, కరెంట్ అకౌంట్ లోటు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా పెట్రోలియం దిగుమతులపై అధికంగా ఆధారపడే భారతదేశానికి ఇది ఒక కీలక సవాలు.ఇక వాతావరణ పరిస్థితులు కూడా మరో ప్రమాదంగా కనిపిస్తున్నాయి. ప్రభావంతో ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు బలహీనపడే అవకాశం ఉందని అంచనా. తక్కువ వర్షపాతం వ్యవసాయ ఉత్పత్తిని దెబ్బతీసి, ఆహార ద్రవ్యోల్బణాన్ని పెంచవచ్చు. అయితే ఈ ప్రతికూలతల మధ్య కూడా భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని నివేదిక చెబుతోంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి 7--7.4 శాతం వృద్ధి అంచనా వేయబడగా, 2025-26లో ఇది 7.6 శాతంగా ఉండొచ్చని అంచనా. బ్యాంకింగ్ వ్యవస్థలో మూలధన సమృద్ధి, మంచి ఆస్తి నాణ్యత, సరిపడ ద్రవ్యత వంటి అంశాలు ఆర్థిక స్థిరత్వాన్ని నిలబెట్టే కీలక బలాలు.ప్రభుత్వం కూడా ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఎరువుల ఉత్పత్తికి గ్యాస్ సరఫరా పెంపు, కస్టమ్స్ సుంకాల మినహాయింపు, ఖరీఫ్ సీజన్‌కు సబ్సిడీల పెంపు వంటి నిర్ణయాలు వ్యయ ఒత్తిళ్లను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే =దీ× ద్రవ్యతను సమర్థంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉంది. ఇంకా ఒక సానుకూల అంశం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఖీూాలు). ఇవి భారత ఎగుమతులను పెంచి, గ్లోబల్ సప్లై చైన్‌లో దేశ స్థానం బలోపేతం చేయగలవు. ప్రపంచ అస్థిరతను ఒక అవకాశంగా మార్చుకునే సామర్థ్యం భారత్‌కు ఉందని నివేదిక పేర్కొంది.

# బ్యాంక్ అకౌంట్ ఉన్నవాళ్లకు గుడ్ న్యూస్.. ఆర్బీఐ కీలక ఆదేశాలు.. ఇక ఆ బాధ ఉండ




డిజిటల్ బ్యాంకింగ్ యుగంలో మన చేతిలో మొబైల్ ఉంటే చాలు.. బ్యాంకింగ్ పనులన్నీ చిటికెలో పూర్తవుతాయి. అయితే ఈ సౌలభ్యంతో పాటు కొన్ని ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి. ముఖ్యంగా బ్యాంక్ యాప్‌లు, వెబ్‌సైట్ల రూపకల్పనలో వినియోగదారులను తప్పుదారి పట్టించే డార్క్ ప్యాటర్న్స్ పట్ల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి మోసపూరిత విధానాలకు స్వస్తి పలకాలని బ్యాంకులకు గడువు విధించింది.ఏమిటీ డార్క్ ప్యాటర్న్స్‌బ్యాంకింగ్ సేవలను వాడుకునేటప్పుడు మనకు తెలియకుండానే అదనపు ఛార్జీలు పడటం, అవసరం లేని ఇన్సూరెన్స్ లేదా సర్వీసులను పదేపదే పాప్ అప్‌ల ద్వారా చూపించడం, క్లిష్టమైన నిబంధనలతో గందరగోళానికి గురిచేయడం వంటి వాటిని డార్క్ ప్యాటర్న్స్ అంటారు. ఇవి వినియోగదారులను తప్పుదోవ పట్టించి, డబ్బులు ఖర్చు పెట్టేలా చేస్తాయి.ఆర్‌బీఐ కీలక ఆదేశాలు.. 2026 జూలై డెడ్ లైన్‌వినియోగదారుల ప్రయోజనాలను రక్షించడానికి ఆర్‌బీఐ రెస్పాన్సిబుల్ బిజినెస్ కండక్ట్ అమెండ్మెంట్ డైరెక్షన్ 2026 ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసింది.బ్యాంకులు తమ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లలో ఉన్న అన్ని రకాల డార్క్ ప్యాటర్న్స్‌ను 2026 జూలై నాటికి పూర్తిగా తొలగించాలి.ఆర్థిక ఉత్పత్తులను ప్రచారం చేసేటప్పుడు వినియోగదారులను తప్పుదారి పట్టించే ప్రకటనలు చేయకూడదు. ఏదైనా కొత్త సేవను అందించే ముందు లేదా అదనపు ఛార్జీ విధించే ముందు వినియోగదారుడి నుండి స్పష్టమైన అనుమతి తీసుకోవడం తప్పనిసరి.వినియోగదారులకు కలిగే లాభాలు:తాము తీసుకునే సేవలు, వాటి ఛార్జీల గురించి పూర్తి అవగాహన ఏర్పడుతుంది.తెలియకుండా జరిగే లావాదేవీలు ఆగిపోతాయి.పారదర్శకమైన విధానాల వల్ల బ్యాంకింగ్ వ్యవస్థపై కస్టమర్ల విశ్వాసం పెరుగుతుంది.ఈ నిర్ణయం డిజిటల్ బ్యాంకింగ్‌ను మరింత సురక్షితంగా, బాధ్యతాయుతంగా మార్చనుంది. వినియోగదారులు కూడా బ్యాంకింగ్ యాప్‌లను ఉపయోగించేటప్పుడు నిబంధనలను జాగ్రత్తగా చదవడం మంచిది.

మంగళవారం,
మే, 26, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



## ఆ స్టార్ హీరో ఇచ్చిన సలహా ఇప్పటికీ పాటిస్తున్నా..



టాలీవుడ్ అందాల చందమామ కాజల్ అగర్వాల్.. ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించింది. పెళ్లి తర్వాత ఈ ముద్దుగుమ్మ ఆచితూచి సినిమాలు చేస్తుంది. భగవంత్ కేసరి సినిమా తర్వాత ఇప్పుడు ఈ అమ్మడు తెలుగులో మరో సినిమా చేయలేదు. కాగా గతంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో తన కో స్టార్స్ గురించి, అల్లు అర్జున్, ప్రభాస్‌లతో తన జ్ఞాపకాలను ఒక ఇంటర్వ్యూలో పంచుకుంది. తాను తన సహనటులందరితోనూ మంచి పని సంబంధాలను కలిగి ఉన్నానని, సెట్‌లో అందరూ సహకారంతో ఉంటారని చెప్పుకొచ్చింది. సలహాలను ఎల్లప్పుడూ స్వాగతిస్తానని, కొన్నిసార్లు సహనటులు ఇచ్చిన సలహాలను తాను ఉపయోగించి అవి విజయవంతం అయినప్పుడు వారికి కృతజ్ఞతలు చెప్పడానికి వెనకాడనని కాజల్ పేర్కొన్నారు.అలాంటి ఒక ముఖ్యమైన సలహాను అల్లు అర్జున్ నుండి పొందినట్లు కాజల్ గుర్తుచేసుకున్నారు. తాను స్వతహాగా ఆత్రుత కలిగిన, చురుకైన వ్యక్తిని కాజల్ తెలిపింది. డైరెక్టర్ "కట్" అని చెప్పిన వెంటనే ఆ సీన్ ఎమోష్నన్ ను వదిలేసే అలవాటు తనకు ఉండేదని, కట్ చెప్పిన వెంటనే తాను రిలాక్స్ అయ్యేదానినని ఆమె చెప్పారు. అయితే, బన్నీ తనకు "కట్" చెప్పిన తర్వాత కెమెరా బీప్ సౌండ్ వినిపించే వరకు భావోద్వేగాన్ని అలానే ఉంచమని సలహా ఇచ్చారని కాజల్ వెల్లడించారు.అలాంటి ఒక ముఖ్యమైన సలహాను అల్లు అర్జున్ నుండి పొందినట్లు కాజల్ గుర్తుచేసుకున్నారు. తాను స్వతహాగా ఆత్రుత కలిగిన, చురుకైన వ్యక్తిని కాజల్ తెలిపింది. డైరెక్టర్ "కట్" అని చెప్పిన వెంటనే ఆ సీన్ ఎమోష్నన్ ను వదిలేసే అలవాటు తనకు ఉండేదని, కట్ చెప్పిన వెంటనే తాను రిలాక్స్ అయ్యేదానినని ఆమె చెప్పారు. అయితే, బన్నీ తనకు "కట్" చెప్పిన తర్వాత కెమెరా బీప్ సౌండ్ వినిపించే వరకు భావోద్వేగాన్ని అలానే ఉంచమని సలహా ఇచ్చారని కాజల్ వెల్లడించారు.

## మా ఆయన బంగారం



నటి అవికా గోర్ రీసెంట్ గా అగ్లీ స్టోరీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా పాజిటివ్ టాక్ తో దూసుకుపోతుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఓ ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది అవికా. తన ఏడేళ్ల ప్రేమ వివాహం, పెళ్లి తర్వాత తన జీవితంలో వచ్చిన మార్పుల గురించి తెలిపింది అవికా. బాలికా వధు వంటి సీరియల్ తో చిన్నతనంలోనే ఆమె కెరీర్ ప్రారంభమైంది. ముంబైలో పెరిగిన అవికాకు రాజస్థానీ భాషపై అవగాహన లేకపోయినా, బాలికా వధులో రాజస్థానీ పాత్రకు ఎంపికైంది. ఈ సీరియల్ విజయం ఆమెకు విశేష గుర్తింపు తెచ్చింది.ఆ తర్వాత 15 ఏళ్ల వయస్సులో ఉయ్యాల జంపాల చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. తాను సినిమాల్లోకి రావాలని, ప్రత్యేకించి తెలుగు చిత్రాలు చేయాలని ఎప్పుడూ అనుకోలేదని, కానీ ఇదంతా అనూహ్యంగా జరిగిందని అవికా తెలిపింది. తన కెరీర్ వేగంగా సాగిందని, బాలికా వధు, ఉయ్యాల జంపాల వంటి డ్రీమ్ రోల్స్ చిన్నతనంలోనే దక్కాయని అవికా చెప్పుకొచ్చింది. తనది ప్రేమ వివాహమని, ఏడేళ్ల నుంచి తమకు ఒకరి గురించి మరొకరికి తెలుసని తెలిపింది. తన తల్లి ఆరు నెలల్లోనే తన భర్తను ఒప్పుకున్నారని అవికా గోర్ పేర్కొందిఆ తర్వాత 15 ఏళ్ల వయస్సులో ఉయ్యాల జంపాల చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. తాను సినిమాల్లోకి రావాలని, ప్రత్యేకించి తెలుగు చిత్రాలు చేయాలని ఎప్పుడూ అనుకోలేదని, కానీ ఇదంతా అనూహ్యంగా జరిగిందని అవికా తెలిపింది. తన కెరీర్ వేగంగా సాగిందని, బాలికా వధు, ఉయ్యాల జంపాల వంటి డ్రీమ్ రోల్స్ చిన్నతనంలోనే దక్కాయని అవికా చెప్పుకొచ్చింది. తనది ప్రేమ వివాహమని, ఏడేళ్ల నుంచి తమకు ఒకరి గురించి మరొకరికి తెలుసని తెలిపింది. తన తల్లి ఆరు నెలల్లోనే తన భర్తను ఒప్పుకున్నారని అవికా గోర్ పేర్కొంది.పెళ్లి తర్వాత తమ దాంపత్య జీవితం చాలా సంతృప్తికరంగా ఉందని, ఒకరినొకరు గౌరవించుకుంటూ, ఒకరి ఎదుగుదలకు మరొకరు మద్దతు ఇస్తూ

## అందుకే 'ఛావా' సినిమాను రిజెక్ట్ చేశాను..



బాలీవుడ్ స్టార్ హీరో విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన హిస్టారికల్ మూవీ ఛావా. ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ మూవీలో రష్మిక మందన్నా ఏసుబాయిగా మెప్పించింది. అలాగే కీలకమైన ఔరంగ జేబు పాత్రలో ఒకప్పటి బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ ఖన్నా అద్దిరిపోయే పెర్ఫామెన్స్ ఇచ్చాడు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఛావా చిత్రం రూ.800 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. బాలీవుడ్ లో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఈ సినిమాలో శంభాజీ పాత్రలో విక్కీ కౌశల్ అభినయం నెక్ట్స్ లెవెల్ అని చెప్పుకోవచ్చు. అతను తప్పితే మరొకరు ఈ పాత్రలో నటించలేరన్న విధంగా యాక్ట్ చేశాడు విక్కీ. ఇక ఆ తర్వాతి రోల్ ఔరంగ జేబు పాత్ర పోషించిన అక్షయ్ ఖన్నాదే అని చెప్పుకోవచ్చు. ముఖ్యంగా క్లైమాక్స్ లో అక్షయ్ క్రూరత్వాన్ని చూసి తిట్టుకోని వారుండరంటే అతి శయోక్తి కాదు. అంతలా ఆ పాత్రలో ఒదిగిపోయాడు అక్షయ్ ఖన్నా. అయితే ఔరంగ జేబు పాత్రకు ఫస్ట్ ఛాయిస్ అక్షయ్ ఖన్నా కాదట. బాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ రణ్ దీప్ హుడాను మొదట ఈ పాత్ర కోసం సంప్రదించారట. అయితే అతను రిజెక్ట్ చేయడంతో అక్షయ్ ఖన్నా లైన్ లోకి వచ్చాడట.తాజాగా ఈ విషయం గురించి రణ్ దీప్ హుడా మాట్లాడుతూ.. 'అప్పటికే నేను స్వతంత్ర్య వీర్ సావర్కర్ సినిమా కోసం బాగా బరువు తగ్గి సన్నబడ్డాను. ఆ సమయంలో ఔరంగజేబు పాత్ర కోసం నేను సరిపోతాననిపించలేదు. పైగా వీర్ సావర్కర్ సినిమా సంబంధించి ఓ కోర్టు కేసు కూడా ఎదుర్కొంటున్నాను. అదే సమయంలో ఛావా సినిమాలో హిందూ-ముస్లింకి సంబంధించిన అంశాలు ఎక్కువగా ఉన్నాయి. దాంతో మళ్లీ ఈ సినిమా కథలో ఇరుక్కుని మరిన్ని ఇబ్బందులు పడాలనుకోలేదు. ఆ దారిలో అసలు నడవాలనుకోలేదు' అని రణ్ దీప్ హుడా చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ నటుడి కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.

## ఆ సీనియర్ నటుడు నన్ను చెప్పుతో కొట్టాడు



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత బండ్ల గణేశ్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కమెడియన్ గా కెరీర్ ప్రారంభించిన ఆయన ఆ తర్వాత సహాయక నటుడిగా, నిర్మాతగానూ సక్సెస్ అయ్యారు. అయితే చాలా రోజులుగా ఆయన సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉన్నారు. సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ తరచూ వార్తల్లో నిలుస్తున్నారు బండ్లన్న. తన ప్రసంగాలు, సోషల్ మీడియా పోస్టులతో నెట్టింట హాట్ టాపిక్ అవుతున్నారు. తాజాగా ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్న బండ్ల గణేష్ చేసిన కామెంట్లు ఇప్పుడు టాలీవుడ్ తో పాటు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ తరచూ వార్తల్లో నిలుస్తున్నారు బండ్లన్న. తన ప్రసంగాలు, సోషల్ మీడియా పోస్టులతో నెట్టింట హాట్ టాపిక్ అవుతున్నారు. తాజాగా ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్న బండ్ల గణేష్ చేసిన కామెంట్లు ఇప్పుడు టాలీవుడ్ తో పాటు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ప్రముఖ నటుడు రాజా రవీంద్ర నిర్వహిస్తోన్న పాడ్ కాస్ట్ కు హాజరయ్యారు బండ్లన్న. చాలా విషయాలపై ఓపెన్ గా మాట్లాడాడు. ' తెలుగు సినిమ ఇండస్ట్రీలో ఓ పెద్దాయన ఉండేవాడు. ఆయన మంచివాడే. నాకు చాలా సాయం చేశాడు. ఆ రోజు ఆయన ఏ మూడ్ లో ఉన్నాడో ఏమో మరి. నాకు బాగా గుర్తుంది. సౌందర్య హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయిన రోజు అది'.

ప్రముఖ నటుడు రాజా రవీంద్ర నిర్వహిస్తోన్న పాడ్ కాస్ట్ కు హాజరయ్యారు బండ్లన్న. చాలా విషయాలపై ఓపెన్ గా మాట్లాడాడు. ' తెలుగు సినిమ ఇండస్ట్రీలో ఓ పెద్దాయన ఉండేవాడు. ఆయన మంచివాడే. నాకు చాలా సాయం చేశాడు. ఆ రోజు ఆయన ఏ మూడ్ లో ఉన్నాడో ఏమో మరి. నాకు బాగా గుర్తుంది. సౌందర్య హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయిన రోజు అది'.కో నటుడు ఆయన పక్కన కూర్చుకున్నాం. మామూలుగా సార్ సార్ అనడం మనకు అలవాటు కదా. అలాగే అంటున్నా. అంతే.. ఏమైందో తెలియదు కానీ సడెన్ గా చెప్పు తీసుకొని కొట్టాడు. ఆ తర్వాత రెండు




దర్శకుడు వి.వి. వినాయక్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాస్ యాక్షన్ సినిమాలకు వినాయక్ పెట్టింది పేరు. ఆయన సినిమా వస్తుందంటే చాలు ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొంటాయి. ఒకానొక సమయంలో భారీ హిట్స్ అందుకున్న వి.వి. వినాయక్ ప్రస్తుతం సినిమాలు తగ్గించారు. చివరిగా బెల్లం కొండ సాయి శ్రీనివాస్ తో హిందీలో ఛత్రపతి సినిమాను రీమేక్ చేశారు. కానీ ఈ సినిమా అంతగా విజయం సాధించలేదు. ఇక ఇప్పుడు ఆయన తిరిగి సినిమాలు చేస్తూ బిజీ అవ్వాలని చూస్తున్నారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వి.వి. వినాయక్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా జూ. ఎన్టీఆర్ తో ఆయన తెరకెక్కించిన ఆది సినిమా గురించి అనేక ఆసక్తికర, అంతగా తెలియని విషయాలను పంచుకున్నారు.ఆ ఇద్దరు స్టార్ డైరెక్టర్లు అవమానించారు.. షూటింగ్ నుంచి ఏడ్చుకుంటూ వెళ్లా..వి.వి. వినాయక్ మాట్లాడుతూ.. ఆది సినిమా ఆకస్మికంగా ప్రారంభమైంది. చెప్పాలని ఉంది సినిమా షూటింగ్ నిమిత్తం వినాయక్ తన బృందంతో కలిసి స్విట్జర్లాండ్‌కు వెళ్లారట. అక్కడ అనూహ్యంగా జూ. ఎన్టీఆర్ ను కలవడం జరిగింది. అప్పటికే వినాయక్ వద్ద వేరే కథ సిద్ధంగా ఉన్నప్పటికీ, తన స్నేహితుడు జూ. ఎన్టీఆర్ కు వినాయక్ ఒక మంచి కథ చెప్పాలని కోరాడట. తారక్ ఆ కథ వినడానికి అంగీకరించారు.

### రెండు రోజుల్లో స్టోరీ రాసా..! కట్ చేస్తే సినిమా ఇండస్ట్రీ హిట్ కొట్టింది.

అయితే, కథా చర్చల మధ్యలో తారక్ స్నేహితుడు కొడాలి నాని అనూహ్యంగా అక్కడకు వచ్చి, జూ. ఎన్టీఆర్ పక్కన నిలబడి మాకు మాస్ కథ కావాలి అని వినాయక్‌ను కోరారట. కొడాలి నాని కోరడంతో వినాయక్ కేవలం రెండు రోజుల్లోనే "ఆది" సినిమా కథను రాశారట. ఆ సమయంలో "ప్రూవ్ చేసుకోవాలనే కసి" తప్ప మరే ఇతర ఆలోచనలు లేవని వినాయక్ గుర్తు చేసుకున్నారు.ఏంటి భయ్యా.. ఈ సిరీస్ ఇలా ఉంది..!! ఓటీటీని ఊపేస్తోంది.. ఎక్కడ చూడొచ్చంటే జూ. ఎన్టీఆర్ సామర్థ్యంపై వినాయక్‌కు మొదటి నుంచి నమ్మకం ఉండేది. తారక్ మొదటి చిత్రం "నిన్ను చూడాలని" విడుదలైనప్పుడు ఆయనకు కేవలం 18 సంవత్సరాలు మాత్రమే. రామోజీరావు గారు ఈ సినిమాను థియేటర్ కు తీసుకెళ్లి చూపించారని వినాయక్ తెలిపారు. నిన్ను చూడాలని క్లైమాక్స్ సన్నివేశంలో తారక్‌ను పొడిచిన తర్వాత, ఆయన "ఏయ్!" అని మాస్‌గా అరుస్తాడు. ఆ సన్నివేశం వినాయక్‌ను బాగా ఆకట్టుకుందట. "అలాంటి మాస్ ఎమోషన్ చూసిన తర్వాత, తారక్‌తో ఒక పెద్ద సినిమా చేయవచ్చని నాకు అనిపించింది," అని వినాయక్ పేర్కొన్నారు. అప్పటికి తారక్ కేవలం "రామాయణం" లాంటి బాలనటుడి పాత్రలు మాత్రమే చేసి ఉండటంతో, యాక్షన్ హీరోగా ఆయన ఎలా ఉంటారో ఎవరికీ అంచనా అందలేదని వినాయక్ అన్నారు. జూ. ఎన్టీఆర్ "స్టూడెంట్ నెం.1" సినిమాతో భారీ విజయం సాధించిన తర్వాత "ఆది" వచ్చింది. ఈ సినిమాతో ఆయన మాస్ యాక్షన్ హీరోగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారని వివి వినాయక్ చెప్పుకొచ్చారు.

## బాలయ్య వదిలేసిన సినిమా.. రవితేజ పూర్తి చేశాడు.



సినిమా పరిశ్రమలో కథలు చేతులు మారడమనేది సర్వ సాధారణం. ఒక హీరో కోసం అనుకున్న కథలు, లైన్లు అనుకోకుండా మరో హీరో వద్దకు వెళ్లడం ఇక్కడ తరచూ జరుగుతుంటుంది. టాలీవుడ్‌లోనూ ఇలాంటివి ఎన్నో ఆసక్తికరమైన సంఘటనలు జరిగాయి. నందమూరి బాలకృష్ణ, మాస్ మహరాజా రవితేజ విషయంలోనూ ఇదే జరిగింది. వివరాల్లోకి వెళితే.. నందమూరి బాలకృష్ణ హీరోగా, ఒక క్రేజీ డైరెక్టర్ దర్శకత్వంలో ఒక క్రేజీ ప్రాజెక్ట్ లాంఛనంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమాలతో ఘనంగా సినిమా ప్రారంభోత్సవం జరిగింది. అయితే బాలయ్య సినిమా అంటేనే అభిమానుల్లో ఉన్న అంచనాలు అన్నీ ఇన్నీ కావు. ఇదే ఆ డైరెక్టర్ ను ఆందోళనకు గురి చేసింది. బాలయ్యను హ్యాండిల్ చేయగలనా? లేదా? అన్న ఒత్తిడి పెరిగిపోయింది. ఏం చేయాలో తెలియక ఏవేవో కారణాలు చెబుతూ సినిమా షూటింగ్ లేట్ చేశాడు. దీంతో చివరికి బాలయ్యనే స్వయంగా ఈ సినిమా నుంచి తప్పుకున్నాడు. ఆ తర్వాత లైన్ లోకి రవితేజ వచ్చాడు. బాలకృష్ణతో అనుకున్న కథను కొద్ది మార్పులు చేసి సినిమాను పూర్తి చేశాడు. కట్ చేస్తే సినిమా రిలీజయ్యాక డిజాస్టర్ గా మిగిలింది. ఆ సినిమా ఏదో చాలా మందికి తెలిసే ఉంటుంది..ఆ మూవీ మరేదో కాదు వీర. 2011లో రిలీజైన ఈ సినిమా ఫ్లాప్ గా నిలిచిపోయింది. రమేశ్ వర్మ తెరకెక్కించిన ఈ సినిమాలో కాజల్ అగర్వాల్, తాప్సీ హీరోయిన్లుగా నటించారు. శ్రీదేవి రవితేజ సోదరి పాత్రలో ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను మొదట బాలయ్యతో అనుకున్నారు రమేశ్ వర్మ. 'భీష్మ' అనే టైటిల్‌ను కూడా ఖరారు చేశారు. శ్రీ సాయి గణేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బెల్లంకొండ సురేష్ ఈ సినిమాను నిర్మిద్దామనుకున్నారు. ఎంతో అట్టహాసంగా పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఇక రెగ్యులర్ షూటింగ్ కూడా

Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangana - 509209, Publisher, Owner And Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com Ph 9441946907